WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 29 ఏప్రిల్ 2025

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 120
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఓటీటీ , సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్‌పై వైఖరేంటి?

### కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్28(సాక్ష్యం): ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలో ప్రసారమవుతున్న అశ్లీల కంటెంట్‌ను కట్టడి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. దీనిపై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం సహా పలు ఓటీటీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు నోటీసులు జారీ చేసింది సర్వోన్నత న్యాయస్థానం.

మిగతా 2 లో..



## పద్మభూష్ణ అందుకున్న బాలకృష్ణ

### రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్28(సాక్ష్యం): ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే.2025 సంవత్సరానికి గాను

మిగతా 2 లో..

# కేసీఆర్ వ్యాఖ్యల్లో అభద్రత

## నేను సీఎం అయిన రెండోరోజే కేసీఆర్ గుండెపగిలింది

- అక్కసు వెళ్లగక్కేలా కేసీఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- మ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సీఎం రేవంత్ చర్చలు

హైదరాబాద్,ఏప్రిల్28(సాక్ష్యం): తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా

మిగతా 2 లో..



## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

- ఎక్కడా కానరాని మహిళలు
- కేసీఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా?
- తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు
- అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించిన కేసీఆర్
- కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు



హైదరాబాద్,ఏప్రిల్28(సాక్ష్యం): బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ – బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి

మిగతా 2 లో..



## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

హైదరాబాద్,ఏప్రిల్28(సాక్ష్యం): హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉ పలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన

మిగతా 2 లో..

## టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్

హైదరాబాద్,ఏప్రిల్28(సాక్ష్యం): పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్

మిగతా 2 లో..

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట



- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్

శ్రీనగర్,ఏప్రిల్28(సాక్ష్యం): ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు.

మిగతా 3 లో..

## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

- తృటిలో తప్పించుకున్న కార్మికులు!
- నిలిచిపోయిన 600 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి

యాదాద్రి,ఏప్రిల్28(సాక్ష్యం): రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ కోసం గత ప్రభుత్వం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్లను నిర్మిస్తోంది. అయితే గత ఏడాది ప్రస్తుత సీఎం సీఎం రేవంత్ రెడ్డి 2, 3 యూనిట్లను జాతికి అంకితం చేశారు.

మిగతా 2 లో..



# భారత్, ఫ్రాన్స్ మధ్య రఫేల్ డీల్..

## 26 రఫేల్ మెరైన్ జెట్ల కోసం కుదిరిన ఒప్పందం

## 64వేల కోట్ల విలువ చేసే జెట్ల కొనుగోళ్ళు



న్యూఢిల్లీ,ఏప్రిల్28(సాక్ష్యం): భారత్-ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కోసం రూ. 64 వేల కోట్ల విలువ చేసే ఒప్పందం జరిగింది. ఈ మేరకు ఇరు దేశాల అధికారుల మధ్య సంతకాలు జరిగాయి. భారత ప్రతినిధిగా రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. దీనికి ఇరుదేశాల రక్షణమంత్రులు వర్చువల్‌గా హాజరైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా రక్షణ మంత్రిత్వశాఖ అధికారులు, ఫ్రాన్స్ రాయబారి హాజరైనట్లు పేర్కొన్నాయి. ఇది పూర్తిగా

మిగతా 2 లో..

## ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ వైస్ ఛైర్ పర్సన్‌గా సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్,ఏప్రిల్28(సాక్ష్యం): సీఎస్ శాంతికుమారి పదవీ విరమణ అనంతరం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ) వైస్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. వీసీ హోదాలో ఎంసీహెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ జనరల్‌గా కూడా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. శాంతికుమారి ఎల్లుండి(ఏప్రిల్ 30) పదవీ విరమణ చేయనున్నారు. కొత్త సీఎస్‌గా ఇప్పటికే రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. శాంతికుమారికి పీసీబీ ఛైర్‌పర్సన్ లేదా సమాచార ప్రధాన కమిషనర్‌గా నియమిస్తారని ప్రచారం జరిగినప్పటికీ ప్రభుత్వం

మిగతా 3 లో..

## ఏప్రిల్ 29 నుంచి ఎప్ సెట్ పరీక్షలు

హైదరాబాద్,ఏప్రిల్28(సాక్ష్యం): ఎప్‌సెట్ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 16 నగరాల్లో 124 ఎగ్జామ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ నెల 29, 30 తేదీల్లో అగ్రికల్చర్ ఫార్మా విభాగాలకు చెందిన పరీక్ష జరగనుంది. మే 2 నుంచి 4వ వరకు ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం ఎగ్జామ్ నిర్వహించనున్నారు. ప్రతిరోజు రెండు సెషన్లలో ఎప్‌సెట్ ఎగ్జామ్స్‌ను నిర్వహించనుండగా.. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి

మిగతా 3 లో..

# ఆపరేషన్ కర్రె గుట్ట ఫైనల్ స్టేజ్‌కు..

## వారం రోజులుగా మావో యిస్తుల కోసం సెర్చ్ ఆపరేషన్

హైదరాబాద్,ఏప్రిల్28(సాక్ష్యం): 2014లో అధికారంలో చేపట్టిన కేంద్రంలోని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బీజేపీ సర్కారు.. అటు బహిర్గత శత్రువులైన ఉ గ్రవాదులతో పాటు అంతర్గత శతృవులైన తీవ్రవాద నక్సలిజం అంతం చేయడాన్ని పనిగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట నక్సలైట్లను ఏరివేసే పనిని మొదలుపెట్టింది. మొత్తంగా ఇప్పటి వరకు 90 శాతం నక్సలైట్స్ మరణించడమే.. లొంగిపోవడం జరిగింది. ఇక ఈ నక్సలిజం పురుడుపోసుకుంది పశ్చిమ బంగాల్ లోని నక్సల్ బరి గ్రామంలో. అక్కడ ఉద్యమం పురుడు పోసుకుంది.ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా దేశ వ్యాప్తంగా నక్సలిజం పలు ప్రాంతాల్లో ప్రబలింది. ముఖ్యంగా పశ్చిమ బంగాల్ తో పాటు ఒరిస్సా, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో నక్సలైట్లకు అడ్డా ఉంది. గతంలో పలు గ్రూపులుగా ఉన్న నక్సల్స్ అందరు కలిసి కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా మావోయిస్ట్‌గా

మిగతా 3 లో..



# సంపాదకీయం

## పన్నుల విధానంతో ధరల స్వారీ !

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డీ కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జిఎస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామా న్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జిఎస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జీ వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఎ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదల ను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జిఎస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కల్లుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రబుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్‌టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యులు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమెలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జిఎస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా..పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జిఎస్టీ వసూళ్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశం పైనా చర్చించడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు. ప్రజలు ఈ అంశాలపై చర్చించాలి. పాలకుల నిజ స్వరూపాన్ని నిగ్గదీయాలి. అప్పుడే పాలకులు దారికొస్తారు.

# కేసీఆర్ వ్యాఖ్యల్లో అభద్రత



**మొదటిపేజీ తరువాయి..**

ఐసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్‌ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.

ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్



**మొదటిపేజీ తరువాయి..**

నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కెసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కెసిఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్‌ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్దం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు- ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు.

## ఓటీటీ , సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్‌పై వైఖరేంటి?

జస్టిస్ బీఆర్ గువాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఈ నోటీసులు జారీ చేసింది. ఓటీటీ, సామాజిక మాధ్యమాల్లో లైంగిక అసభ్యకరమైన కంటెంట్‌ను నిషేధించేందుకు నేషనల్ కంటెంట్ కంట్రోల్ అథారిటీని ఏర్పాటు చేసి మార్గదర్శకాలు జారీ చేయాలని ఐదుగురు పిటిషనర్లు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే దీనిపై సరైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించి కొన్ని నిబంధనలు ఇప్పటికే ఉ



న్నాయని, భవిష్యత్తులో మరిన్నింటిని అమలు చేస్తామని కేంద్రం తరపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బదులిచ్చారు. మరోవైపు ఈ పిటిషన్‌పై విచారణ సమయంలో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి లైంగిక అసభ్యకరమైన కంటెంట్ కారణంగా పిల్లలు, యువతతో పాటు పెద్దల ఆలోచనలు కూడా కలుషితం అవుతాయని అభిప్రాయపడింది. ఇది వికృతమైన, అసహజమైన లైంగిక ధోరణులకు దారితీస్తుందని సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో నేరాల రేటు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అంతేకాకుండా విచారణ సమయంలో పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాల పరిధిలోని ఒక ముఖ్యమైన సమస్యను పిటిషనర్ లేవనెత్తారు. దీనిపై జస్టిస్ బీఆర్ గువాయ్ స్పందిస్తూ ఇప్పటికే పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నామని తమపై ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు.


## పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణ

పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. ఢిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-క్లాస్ అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

మిగిలిన మూడు యూనిట్లను కూడా విద్యుత్ ఉత్పత్తికి సిద్ధం చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. ఇందులో భాగంగా వచ్చే నెలలో యూనిట్ %-% 1ను ప్రారంభించేందుకు అధికారులు ట్రయల్ రన్ చేస్తున్నారు. ఈ క్రమంలో యూనిట్ %-% 1 బాయిలర్‌కు ఆయిల్ సప్లై చేసే పైప్ లీక్ అయ్యింది. అదే సమయంలో కింద వెల్డింగ్ పనులు చేస్తుండటంతో.. ఆ నిప్పు రవ్వలు అయిల్‌పై పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు యూనిట్ మొత్తానికి వ్యాపించాయి.ప్రమాద సమయంలో కార్మికులు దూరంగా ఉండటంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ ప్రమాదం కారణంగా ప్లాంట్‌లో 600 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. కాగా ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అయితే ట్రయల్ రన్ చేసేటప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరగడం సహజమే అని థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు చెబుతున్నారు.



## టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్

**మొదటిపేజీ తరువాయి..**

ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి..**

కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.



# భారత్, ఫ్రాన్స్ మధ్య రఫేల్ డీల్..

**మొదటిపేజీ తరువాయి..**

భారత్-ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందమని వివరించాయి.భారత్-ఫ్రాన్స్‌ల మధ్య ద్వైపాక్షిక రక్షణ సహకారం బలోపేతమే లక్ష్యంగా ఇరుదేశాల ప్రభుత్వాల మధ్య, ఇంకా ప్రభుత్వం, వ్యాపారాల మధ్య అనేక అనుబంధ ఒప్పందాలు జరిగినట్లు తెలుస్తోంది. 26 రఫేల్ మెరైన్ జెట్లను విమాన వాహకనౌకలపై వెంటనే మోహరించాల్సిన అవసరం ఉంది.

వీటిల్లో 22 సింగిల్ సీటర్ జెట్లు కాగా మరో నాలుగు ట్విన్ సీటర్ ట్రైనర్లు ఉన్నాయని, వీటి డెలివరీలు 2031 నాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే, ఈ విమానాలను ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై మోహరించనుంది భారత్. ప్రస్తుతం వాడుతున్న మిగ్ 29ల స్థానంలో వీటిని భర్తీ చేయనునుంది. అంతకుముందు ఐఎన్ఎస్ విక్రాంత్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కోసం యుద్ధ విమానాల కోసం ఫ్రెంచ్ డిఫెన్స్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్ నుంచి భారత్ కొనుగోలు చేసింది. రెండు వారాల క్రితం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో వీటిని కొనుగోలుకు ఆమోద ముద్ర పడింది. కాగా, ప్రస్తుతం భారత వాయుసేన మొత్తం 36 రఫేల్ యుద్ధ విమానాలను వినియోగిస్తోంది. తాజాగా నేవీ కూడా వీటిని కొనుగోలు చేయనుండటం వల్ల రెండు దళాల మధ్య సమన్వయం పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. బడ్డీ-బడ్డీ రీఫ్యూయలింగ్‌కు అవకాశం ఉంటుందని అంటున్నారు. ఓ ఫైటర్ జెట్ రీఫ్యూయలింగ్ పాడ్ సాయంతో మరో ఫైటర్ జెట్‌లో ఇంధనం నింపడాన్ని ఇలా అంటారు. అప్పుడు భారీ ఫ్యూయల్ ట్యాంకర్ విమానాల అవసరం ఉండదు.



## పరీక్షల్లో ఫెయిల్‌అవుతానన్న భయం

### ఉరేసుకుని టెన్త్ విద్యార్థి బలవన్మరణం

హైదరాబాద్,ఏప్రిల్28(సాక్ష్యం): నగరంలోని అల్వాల్, వెస్ట్ వెంకటాపురంలో విషాదం చోటుచేసుకుంది. పరీక్షల్లో విఫలమవుతాననే భయం ఓ లేత ప్రాణాన్ని బలితీసుకుంది. వర్గల్ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో పదో తరగతి చదువుతున్న సంజయ్ కుమార్ (15), ఫలితాల వెల్లడికి ముందే తీవ్రమైన ఆందోళనకు గురయ్యాడు. ఇటీవలే టెన్త్ పరీక్షలు ముగియడంతో సంజయ్ సెలవుల కోసం ఇంటికి వచ్చాడు. అయితే, మరో రెండు రోజుల్లో ఫలితాలు రానున్నాయనే వార్త అతని మనసులో భయాన్ని నింపింది. స్నేహితులు చెప్పిన మాటలు మరింత కలవరపెట్టడంతో, పరీక్షల్లో తప్పకుండా ఫెయిల్ అవుతాననే నిర్ణయానికి వచ్చేశాడు. ఈ భయంతోనే ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని తన జీవితాన్ని ముగించాడు. చిన్న వయసులోనే సంజయ్ తీసుకున్న ఈ తీవ్రమైన నిర్ణయం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. మార్కులు, ఫలితాలు కేవలం ఒక అంచనా మాత్రమేనని, జీవితం వాటికి ఎంతో అతీతమైనదని చెప్పే ప్రయత్నం చేయడంలో సమాజం ఎక్కడో విఫలమైందని ఈ ఘటన గుర్తుచేస్తోంది. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, ఫలితాల భయం ఎంత తీవ్రంగా ఉంటుందో ఈ ఉదంతం కళ్లకు కడుతోంది. సంజయ్ మరణం అతని కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఈ దుఃఖ సమయంలో వారిని ఓదార్చడం ఎవరి తరమూ కాదు. ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని నింపడం, పరీక్షలను కేవలం ఒక మైలురాయిగా చూడటం నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే పోలీస్ లకు సమాచారం అందించాలి ..డిఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 28,( సాక్ష్యం న్యూస్ ), కొత్త వ్యక్తులు





గ్రామాల్లోకి ప్రవేశిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఇల్లందు డిఎస్పి చంద్రభాను అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బూర్సాయి గోత్తి కోయ గ్రామంలో నిర్వహించిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ఆదీవాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి సౌకర్యాలను అందించడంలో ఎస్పి రోహిత్ రాజ్ ఎల్లవేళలా ముందుంటారని,ఇతర శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్,ఆళ్ళపల్లి ఎస్సై సోమేశ్వర్ కుమార్, సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

మొదటిపేజీ తరువాయి..

ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు




బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# ఆపరేషన్ కర్రె గుట్ట ఫైనల్ స్టేజ్‌కు..

మొదటిపేజీ తరువాయి..

ఆ తర్వాత తన పేరు మార్చుకుంది. నక్సలైట్స్‌కు ప్రస్తుతం కేంద్ర బిందువుగా ఉన్నది మాత్రం చత్తీస్‌గడ్‌లోని జగదల్ పూర్‌లోని బస్తర్ ప్రాంతం. దీన్నే దండకారణ్యం అంటారు. ఇది చత్తీస్‌గడ్, మహారాష్ట్ర, ఒడిషా, తెలంగాణ, ఏపీల్లో విస్తరించి ఉంది.ఈ ప్రాంతాల్లోనే నక్సలైట్స్ తమ కార్యకలాపాలను కొనసాగిస్తూ ఉంటారు. ఇండియన్ మావోయిస్టులు.. %×ూ×ూ%, బొకోహరామ్ తర్వాత మూడో అతిపెద్ద తీవ్రవాద సంస్థ అని ఐక్యరాజ్య సమితి పేర్కొంది.ఈ నేపథ్యంలో తెలంగాణలో మావో అంతు తేల్చేందుకు కేంద్రం కంకణం కట్టుకుంది. ఇప్పటికే తెలంగాణ, ఛత్తీస్ సరిహద్దులోని



కర్రెగుట్టలో ఆపరేషన్ కొసాగుతుంది. అయితే బలగాల కూంబింగ్‌లో వారికి మావోల బంకర్ బయటపడింది. అయితే పోలీసులు తమను చుట్టుముడుతున్నారన్న సమాచారంతో మావోయిస్టులు వారి స్థావరాల నుంచి తప్పించుకున్నారన్న వార్తలు వినపడుతున్నాయి.

### ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ వైస్ ఛైర్ పర్సన్‌గా సీఎస్ శాంతికుమారి

మొదటిపేజీ తరువాయి..

ఎంసీహెచ్‌ఆర్‌డీ బాధ్యతలను అప్పగించింది. తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌కు ఇద్దరు సభ్యులను నియమిస్తూ ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ టెక్నికల్ సభ్యుడిగా కంచర్ల రఘును, ఫైనాన్స్ సభ్యుడిగా చెరుకూరి శ్రీనివాసరావును నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ ఇద్దరు సభ్యులు ఐదేళ్లపాటు, లేదంటే 65 ఏళ్ల వయసు పూర్తయ్యే వరకు ఏది ముందు పూర్తయితే అది పరిగణలోకి తీసుకోనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ఛైర్మన్‌గా దేవరాజు నాగర్జున్ ఇటీవలే పదవీ బాధ్యతలు చేపట్టారు. ఛైర్మన్ నియామకం అనంతరం ప్రభుత్వం మెంబర్స్ నియామకం కోసం నోటిఫికేషన్ జారీచేయడంతో పాటు వారి నియామక ప్రక్రియను కూడా వేగంగా పూర్తిచేసింది. దీంతో పూర్తిస్థాయిలో కమిషన్ అందుబాటులోకి వచ్చింది.

### ఏప్రిల్ 29 నుంచి ఎప్ సెట్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

సెషన్.. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండో సెషన్ నిర్వహించనున్నారు. ఒక్క నిమిషం పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన పరీక్షకు అనుమతించేది లేదంటూ అధికారులు స్పష్టం చేశారు. ఒక్క నిమిషం నిబంధన కఠినంగా అమలుచేస్తుండటంతో విద్యార్థులు రెండు గంటల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఈసారి హాల్ టికెట్లలో ప్రత్యేకంగా గూగుల్ మ్యాప్స్‌తో లింక్ చేయబడిన క్యూ ఆర్ కోడ్‌ను చేర్చినట్టు అధికారులు వెల్లడించారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రాన్ని సులభంగా గుర్తించేందుకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన వెంటనే పరీక్షా కేంద్రానికి దూరం సహా పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు అధికారులు. ఎప్ సెట్ పరీక్షలకు సంబంధించిన అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా ఈ సారి నమూనా పరీక్ష పేపర్లను ఉన్నత విద్యామండలి అందుబాటులో ఉంచింది. ఈ మేరకు ఆన్‌లైన్‌లో ఎలాంటి పాస్‌వర్డ్ లేకుండానే వివిధ పేపర్ల మాక్ టెస్టులను విద్యార్థులు వినియోగించుకున్నారు. ఎప్ సెట్ కు మొత్తం 3 లక్షల పైన విద్యార్థులు అప్లై చేసుకున్నారు. ఇందులో ఇంజినీరింగ్ స్ట్రీమ్‌కు 2 లక్షల 20 వేల 49 మంది స్టూడెంట్స్ దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ కోసం 86,493 మంది అప్లై చేశారు. ఈ రెండింటికి కలిపి 254 అప్లికేషన్లు వచ్చాయి. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది.

## భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

### డాన్, జియో న్యూస్ వంటి యూట్యూబ్ చానెళ్లపై నిషేధం
### పహల్గామ్ దాడిపై బిబిసి వార్తకు కూడా ఖండన

న్యూఢిల్లీ,ఏప్రిల్28(సాక్ష్యం): భారత్ గురించి 'తప్పుడు, రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను' ప్రసారం చేస్తున్నాయనే ఆరోపణపై 16 పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. అదే సమయలో పహల్గామ్ దాడిపై బిబిసి ప్రసారం చేసిన వార్తకు కూడా కేంద్రం తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసిందని అధికారులు సోమవారం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక పట్టణం పహల్గామ్ మైదాన ప్రాంతంలో ఈ నెల 22ప ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది. ఆ దాడిలో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులు హతులైన విషయం విదితమే. ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొన్న బిబిసి ప్రసారం చేసే వార్తలను విదేశాంగ మంత్రిత్వశాఖ పర్యవేక్షించనున్నదని అధికారులు తెలిపారు. కేంద్రం నిషేధించిన పాక్ యూట్యూబ్ చానెళ్లు డాన్ న్యూస్, ఇర్షాద్ భట్టి, సమా టివి, ఎఆర్‌వై న్యూస్, బిఒఎల న్యూస్, రఫ్తార్, ది పాకిస్తాన్ రెఫరెన్స్, జియో న్యూస్, సమా స్పోర్ట్, జిఎన్ఎన్, ఉజెయిర్ క్రికెట్, ఉమర్ చీమా ఎక్స్‌క్లూజివ్, ఆస్మా షిరాజి, మునీబ్ ఫారూఖ్, సునో న్యూస్, రజీ నామా. 'జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో భారత్‌పైన, దాని సైన్యం, భద్రతా సంస్థలపైన రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను. అసత్య, తప్పుదోవ పట్టించే కథనాలను ప్రసారం చేస్తున్నందుకు పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిషేధించింది' అని అధికారులు వివరించారు. పహల్గామ్‌లో ఇటీవలి భీకర ఉగ్ర దాడికి సంబంధించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ బిబిసి ప్రచురించిన ఒక కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ దాడిని 'తీవ్రవాదుల దాడి'గా అభివర్ణించడాన్ని కేంద్రం ఆక్షేపిస్తూ, బిబిసి పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తోందని ఆరోపించింది. విదేశాంగ శాఖ ఈ మేరకు బిబిసి భారత్ విభాగం అధిపతి జాకీ మార్టిన్‌కు లేఖ రాసింది. 'కాశ్మీర్‌లో దాడి తరువాత భారతీయులకు వీసాలనే పాకిస్తాన్ రద్దు చేసింది' అనే శీర్షికతో బిబిసి ప్రచురించిన కథనంలో పహల్గామ్ ఘటనను ఉగ్రవాద చర్యగా పేర్కొనడానికి బదులు 'మిలిటెంట్ దాడి' అని ప్రస్తావించడంపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది వాస్తవాలను వక్రీకరించడమేనని, బాధితుల పట్ల అగౌరవాన్ని సూచిస్తుందని కేంద్రం తన లేఖలో పేర్కొన్నది. ఉగ్ర దాడి తీవ్రతను తగ్గించి చూపే యత్నం చేశారని ప్రభుత్వం విమర్శించింది. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని బిబిసికి సూచిస్తూ, ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన దాడికి సంబంధించిన పూర్తి వివరాలను కూడా విదేశాంగ శాఖ తన లేఖతో పాటు- పంపింది. 'ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొనడంపై బిబిసికి ఒక లేఖ పంపడమైంది. ఎంఇఎ విదేశీ ప్రచార విభాగం బిబిసి వార్త పంపే తీరును పర్యవేక్షించనున్నది' అని అధికారి ఒకరు తెలియజేశారు. ఆ రోజు పట్టపగలు, రద్దీగా ఉన్న ప్రాంతంలో ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఆ ఘటనను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి కూడా.




### ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

ద

భద్రాచలం,ఏప్రిల్28(సాక్ష్యం): ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ-ని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ- గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్‌పి రోహిత్ రాజ్, తెలుపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్‌డిఒ మధు, హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

పటిష్టమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే ఉంటారు. వారి కష్టాలు తెలుసు కాబట్టి వాళ్లను ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలి. ఈ ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టు-కుంది. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.

## రేవంత్‌కు కేసీఆర్ అండదండలు

### ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం
### బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్28(సాక్ష్యం): రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య అవగాహన ఉందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారని స్పష్టం అవుతుందని.. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటే నని స్పష్టం అవుతుందన్నారు. వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ విధ్వంసానికి కారణం కేసీఆర్ అన్నారు. సభకోసం రూ.150 కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష మందిని కూడా జమ చేయలేక పోయారని ఆరోపించారు. సభ అట్టర్ ఫ్లాప్ అయింది. తెలంగాణ కు కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చింది కేసీఆర్ నీకు తెలియదా? అన్ని తెలిసి 11 రూపాయలు కూడా ఇవ్వలేదని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. మీరు పాలివ్వలేదని తెలిసే మిమ్మల్ని ప్రజలు ఓడించారు. మావోయిస్టులను చర్చలకు పిలువలేదు కేసీఆర్... మీ ప్రభుత్వంలో ఎన్కౌంటర్లు చేయలేదా? హింసను వీడనాడి జన జీవనంలోకి రావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చెయ్యి.. అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు... గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపి ఆ తరవాత వాళ్ళను చంపింది నిజం కాదా... ఆ ప్రభుత్వంలో మీరు కూడా భాగస్వాములే కదా? తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది అని పగటి కలలు కంటు-న్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు అసహ్యించుకుంటారు తప్ప మిమ్మల్ని అక్కున చేర్చుకోరు. బీఆర్ఎస్ మోడల్ అంటే దుర్మార్గం, కుటుంబ పాలన, విధ్వంసం, అరాచకం. కాళేశ్వరం గురించి కెసిఆర్ ఎందుకు మాట్లాడరు. అది ఎత్తిపోతల పథకం కాదు, తిప్పి పోతల పథకం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.



ఇండియన్ బ్యాంక్ Indian Bank
ఇలాహాబాద్ ALLAHABAD
గాయత్రినగర్-మల్కాజ్‌గిరి బ్రాంచ్
42-482/53/A, సీతారామ నిలయం, గాయత్రినగర్ లేన్
రాధిక థియేటర్ పక్కన, మౌలాలి
సవరణ
M/s. ఎలక్ట్రో వేవ్ టెక్నాలజీస్ వేలం నోటీసుకు సంబంధించి గాయత్రి నగర్ బ్రాంచ్, 26.04.2025న ది సౌత్ ఇండియా టైమ్స్ + సాక్ష్యంలో ప్రచురించబడిన స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు సవరణ, రిజర్వ్ ధర రూ. 68,00,000.00 (రూపాయలు అరవై ఎనిమిది లక్షలు మాత్రమే) కు బదులుగా రూ. 50,40,000.00 (రూపాయలు యాభై లక్షల నలభై వేలు మాత్రమే) మరియు EMD రూ. 6,80,000.00 (రూపాయలు ఆరు లక్షల ఎనభై వేలు మాత్రమే) కు బదులుగా రూ. 5,04,000.00 (రూపాయలు ఐదు లక్షల నాలుగు వేలు మాత్రమే) అని చదువుకోగలరు. 21.04.2025 తేదీ నాటి వేలం నోటీసులోని ఇతర వివరాల్లో ఎలాంటి మార్పు లేదు.
తేది: 21-ఏప్రిల్-2025
సం/- అధీకృత అధికారి

# వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి సహకరించాలి

## సామాజిక ఉద్యమకర్త సయ్యద్ బషీరుద్దీన్

కోదాడ ఏప్రిల్ 27 (సాక్ష్యం)

పట్టణంలోని లక్ష్మీపురం ఇందిరమ్మ కాలనీలో వెంకటేశ్వర స్వామి గుడి





నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయించాలని సామాజిక ఉద్యమకర్త సయ్యద్ బషీరుద్దీన్ ఆదివారం ప్రజలను కోరారు. 2007లో ప్రజల అవసరాల కోసం గుడి, చర్చి, మసీదుకు స్థలాలు కేటాయించగా చర్చి, మసీదు నిర్మాణం పూర్తైందని, గుడి నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోవడం విచారకరం అన్నారు. మత సామరస్యం కోణంలో అందరూ గుడి నిర్మాణానికి ముందుకు వచ్చి ప్రజల మధ్య ఐక్యతను చాటాలని కోరారు.

# కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపిక

కోదాడ ఏప్రిల్ 28 (సాక్ష్యం)

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. స్నైండర్ ఎలెక్ట్రిక్ కంపెనీలో ఈ నెల 12.04.2025 న జరిగిన ప్రాంగణ ఎంపికలో 12 మంది సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 3.5 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ అనీస్ పాషా ,



ప్రశాంతి టెక్నికల్ హెడ్ మరియు సంజీవ్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ అభినందించడం జరిగింది.ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను కోర్ కంపెనీ లో స్థానం దొరకడం అదృష్టం అన్నారు. ఈ ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఏజాజ్ అధ్యాపక మిత్రులను అభినందించడం జరిగింది.

# విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి: పందిరి నాగిరెడ్డి

కోదాడ ఏప్రిల్ 28 (సాక్ష్యం)

కోదాడ యం యస్ జూనియర్ కళాశాల ఎంపీహెచ్ డబ్ల్యూ, ఎంఎల్ టి గ్రూప్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కళాశాల ఆడిటోరియంలో



నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన యం.యస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో,పట్టుదలతో చదవటం వలన అందరూ ప్రయోజకులు కాగలిగారని అన్నారు. విద్యా సంస్థల సీఈవో యస్ యస్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని, వారి కదలికలను నిశితంగా పరిశీలించాలని అన్నారు. విద్యావేత్త లింగయ్య,అధ్యాపకులు రహీమ్,శ్రీనివాస్,సృజన,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం అధిధులను,అధ్యాపకులను శాలువాలతో సన్మానించి, మెమెంటోలు అందజేశారు.

# ప్రధానమంత్రి బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

మెదక్ జిల్లా ప్రతినిధి 28 ఏప్రిల్ సాక్ష్యం న్యూస్:

ప్రధానమంత్రి బాల పురస్కార్ అవార్డులకు సంబంధించి జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డ్ లో కోసం అర్హులైన చిన్నారులకు 2025 -2026 లో భాగంగా అందించనున్న బాలశక్తి పురస్కార్ అవార్డులకు 31.07.2025 వ తేదీలోగా ఆన్ లైనులో దరఖాస్తు చేసుకోవాలని. దీనికి 06 నుంచి 18 ఏళ్లలోగా లోపు బాల బాలికలు వివిధ రంగాలలో అనగా ఆవిష్కరణ మరియు సృజనాత్మకత, మంచి అభ్యాస వాతావరణం, సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు, సామజిక సేవ, శాస్త్ర, సాంకేతిక మరియు ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాల బాలికలు తేదీ: 31.07.2025 లోపు https://awards.gov.in దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# కొనుగోలు కేంద్రానికి సన్నధాన్యం దిగుమతి చేసిన దళారీ

## ఖమ్మం జిల్లా నుంచి రెండు లారీలతో దిగుమతి.. విచారణ చేపట్టిన అధికారులు

ఖానాపురం ఏప్రిల్ 28 (సాక్ష్యం న్యూస్ ) : ఇతర జిల్లా ప్రాంతాలలో తక్కువ ధరకు కొనుగోలు చేసిన వరి ధాన్యంను ప్రభుత్వ మద్దతు





ధరకు విక్రయించి లాభాలు గడించవచ్చునని సన్నధాన్యంను కొనుగోలు కేంద్రంలో దిగుమతి చేసి పట్టుబడిన వైనం వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలో చోటుచేసుకుంది.

ఖమ్మం జిల్లా ప్రాంతంలో రైతుల నుండి దళారీ (వ్యాపారి)తక్కువ ధరకు కొనుగోలు చేసిన సన్నధాన్యంను ఏకంగా రెండు లారీలతో సుమారు 600 క్వింటాళ్ళ ధాన్యంను వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలోని పెద్దమ్మగడ్డతండా సమీపంలోని హరితమిత్ర పొదుపు సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రంలో దిగుమతి చేశాడు. స్థానిక పెద్దమ్మగడ్డ తండాకు చెందిన వ్యాపారి గుగులోత్ నరేష్ సమీపంలోని హరితమిత్ర పొదుపు సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రెండు లారీలతో సన్న ధాన్యంను దిగుమతి చేసి ఆరబోశాడు.స్థానికంగా వరికోతలు ఇప్పుడుప్పుడే ప్రారంభమవుతుండగా పెద్ద మొత్తంలో ధాన్యం దిగుమతి పలువురికి పలు అనుమానాలకు తావిచ్చింది. ఖమ్మం జిల్లాలో రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసిన ధాన్యంను ,అదే ధాన్యంను కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే ప్రభుత్వ మద్దతు ధర ,బోనస్ వస్తుందని లాభాలు గడించవచ్చునని వ్యాపారి వక్రబుద్ధికి అధికారులకు సమాచారం అందింది. దీంతో స్థానిక తహశీల్దార్ పి.కిరణ్ కుమార్ , స్పెషల్ ఆఫీసర్ తోట శ్రీనివాస్ , సివిల్ సప్లయ్ డిటీ సంధ్యరాణి, మండల రెవిన్యూ ఇన్ స్పెక్టర్ గాయత్రి , బైరబోయిన ఐలేష్ ముదిరాజ్ , ఏవో బోగ శ్రీనివాస్ , ఏఈఓ ఆశాదీఫ్ ,ఎస్ ఐ సీ హెచ్ రఘుపతి , అధికారుల బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. సదరు ధాన్యం వ్యాపారి గుగులోత్ నరేష్ ను అధికారులు విచారించారు. తను మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని తన బంధువులకు చెందిన ధాన్యం ను సేకరించానని , మిల్లుకు తరలించే ముందు ఆరబెట్టడానికి ఇంటి ముందు ఉన్న కోనుగోలు కేంద్రంలో స్థలం ఉందని ధాన్యాన్ని ఆరబెట్టడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో విక్రయించబోనని అధికారులకు వాంగ్మూలం రాసి ఇచ్చాడు. హరితమిత్ర పొదుపు సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంఛార్జీలు వీరంనేని సాగర్ ,ముస్తాఫ లు తమకు తెలియకుండానే దళారీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసినట్లు అధికారులకు తెలిపారు. కాగా ధాన్యం కొనుగోలు ఏ రైతుల నుంచి చేశారో వివరాలు లేవని ,ధాన్యం దిగుమతి పై పలు అనుమానాలు ఉన్నాయని , జిల్లా ఉన్నతాధికారులు పూర్తి విచారణ చేసి అనుమతి ఇచ్చేంత వరకు ధాన్యంను అక్కడి నుంచి తీయకూడదని సదరు దళారీకి తహాశీల్దార్ ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి:అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధిఏప్రిల్.28 సాక్ష్యం న్యూస్:

ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన ప్రజలు గ్రామంలో ఏ.ఎన్.ఎం. గా వైద్య సేవలు అందించిన కె. జ్యోతిని డిప్యుటేషన్ పై వేరే గ్రామానికి పంపివ్వడం జరిగిందని, అట్టి ఏ.ఎన్.ఎం.ను తమ గ్రామంలోనే కొనసాగేలా చూడాలని కోరారు. మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి అధ్యక్షులు రేషన్ షాపుల ద్వారా తెల్ల కార్డు కలిగిన లబ్ది దారులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయబడుతున్న సన్నబియ్యం సరైన తూకంతో అందించాలని కోరారు. మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన దాసరి విజయ తన పేరు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాలో ఉన్నదని అట్టి జాబితా నుండి తన పేరును తొలగించుటకు కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తనకు న్యాయం చేయాలని అదే విధంగా తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయగలరని కోరారు. ఈ సందర్భంగా రెవెన్యూ( 37 ),మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్( 6),డి.ఆర్.డి.ఓ( 6 ),హౌసింగ్ డిపార్ట్మెంట్( 8 ) ఈ విధంగా వివిధ శాఖలకు సంబందించి ఈ రోజు ప్రజావాణి లో వచ్చిన (78) దరఖాస్తులను పరిష్కారం





కొరకు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి లో మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి, సి.పి.ఓ సుబ్బారావు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, బి.సి, ఎస్.సి డెవలప్మెంట్ అధికారులు నరసింహా స్వామి, శ్రీనివాసరావు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జి.ఎం.ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశారాం, ఎంప్లాయ్ మెంట్ అధికారి రజిత, హౌసింగ్ అధికారి రాజయ్యఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, పెన్షన్ విభాగం అధికారి శంకర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ పవన్ కుమార్, వివిధ మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 28(సాక్ష్యం న్యూస్):

పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం





కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 53 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 06, ఇతర శాఖలకు సంబంధించినవి 19 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మకం,సులభతర పారదర్శకమైనది, నూతన భూభారతి చట్టం 2025

## సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల రైతులు, ప్రజలందరికీ అందరికీ న్యాయమైన సత్వర సేవలు

## భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గం చూపే భూభారతి చట్టం

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 సాక్ష్యం న్యూస్:

చారిత్రాత్మకం,సులభతర పారదర్శకంమైనది, నూతన భూభారతి చట్టం 2025, ఆర్ఓఆర్ చట్టం- 2025,పై అవహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన సులభతరమైన సామాన్య రైతులు, ఇరు వర్గాల వారికి నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలోనే విచారణ చేసి సమస్యను పరిష్కరించడం కోసం తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి, కలెక్టర్ స్థాయిలలో నిర్ణీత పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ గత ధరణి కాలంలో న్యాయమైన చిన్న చిన్న వారసత్వ, వివరాలు తదితర రికార్డులు అందుబాటులో ఉంటాయని అన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతు యొక్క సమయం పరిష్కార సమయాలను నూతన చట్టంలో సెక్షన్ల వారీగా





సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల రైతులు, ప్రజలందరికీ న్యాయమైన సత్వర సేవలు,భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గం చూపే భూభారతి చట్టం అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు సోమవారం పెద్ద వంగర, తొర్రూరు మండలాల రైతు వేదికలలో, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కే.వీర బ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, ఆర్డీఓ గణేష్ పిపిటి, చదివి రైతులకు, ప్రజలకు, హాజరైన వారందరికీ భూభారతి కొత్త ప్రజలు బడుగు బలహీన వర్గాల భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త నూతన భూ భారతీ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో ధరణి వలన రెవెన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించలేకపోయారని, సామాన్య ప్రజలు సివిల్ కోర్టు తదితర మార్గాల ద్వారా న్యాయం పొందలేక అంతవరకు వెళ్ళే స్థితిలో ఉండేవారుకాదనితద్వారా సమస్యలు అలాగే మిగిలిపోయేవి అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టం- 2025 ద్వారా ప్రతి భూ సమస్యకు పరిష్కార మార్గాలు సెక్షన్ల వారిగా ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ఏదైనా సమస్య వచ్చినప్పుడు దరఖాస్తులు స్వీకరించి సమయంలో రైతుల న్యాయం జరిగేలా చట్టం రూపొందించారని, ప్రస్తుతం అన్ని స్థాయిలలో రైతులకు అప్పీల్ (దరఖాస్తులు ) చేసుకునే అవకాశం ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు. అందుకోసం ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, సర్వేయర్లను నియమించడం కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకోవడం కోసం పకడ్బందీ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతున్నామని రైతులు, ప్రజలు, అన్ని వర్గాల వారు ఈ నూతన రెవెన్యూ చట్టం పై అవగాహన హద్దుల పంచాయితీలు, పేరు మార్పు, చేర్పులు తదితర భూ సమస్యలను పరిష్కరించే అధికారము రెవెన్యూ అధికారులకు లేకుండా ఉండేదని, గ్రామస్థాయిలో ఎవరు రెవెన్యూ రికార్డులు నిర్వహణ సిబ్బంది లేకపోవడం సమస్యలు అనేకం అలాగే మిగిలిపోయాయి అని గుర్తుకు చేశారు. ప్రస్తుత రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు.గ్రామస్థాయిలో గ్రామ పాలన అధికారి, సర్వేయర్లు నియమించడం ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉంటుందని, సరిహద్దులు, భూ వివరాలు, మ్యాపు పూర్తిగా వివరించడం జరిగిందని అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూభారతి చట్టం ద్వారా అందరికీ వేగవంతమైన న్యాయమైన సేవలు అందుతాయన్నారు. గత ధరణి, ప్రస్తుత భూభారతి చట్టం వ్యత్యాసాలపై రైతులకు సవివరంగా ఆయన వివరించారు, ఈ రెవెన్యూ సదస్సులో ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహ మూర్తి,స్థానిక తహసిల్దార్లు మహేందర్, శ్రీనివాస్ ఎంపిడిఓలు వేణుమాధవ్, పూర్ణచందర్ రెడ్డి, ఎడిఏ విజయ్ చంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి

## అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 28(సాక్ష్యం న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉ న్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు



ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉ న్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌ సింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టు లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి డి సూర్య నారాయణ, ఏ పి డి వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపి ఓ లు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని బిఆర్ ఎస్ నాయకుడు ప్రవీణ్ మృతి

### పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగామ పట్టణ కేంద్రంలోని ధర్మకంచకు చెందిన బిఆర్ఎస్





నాయకుడు పానుగంటి ప్రవీణ్ సోమవారం ఉదయం ఉరి వేసుకొని మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రవీణ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గారు పరామర్శించి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల కృషి ఫలితంగానే వరంగల్ సభ విజయవంతం

### వరంగల్ సభకు తరలివచ్చిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు

### మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పొన్నాల లక్ష్మయ్య

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మరోమారు ప్రపంచానికి చాటే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ వరంగల్ సభను విజయవంతమైందని



మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పొన్నాల లక్ష్మయ్య సోమవారం రోజున సంతోషం వ్యక్తం చేశారు. ఏ సభ అయినా విజయవంతం కావాలంటే కార్యకర్తల శ్రమ, కృషి ప్రధానమని, ఎండను సైతం లెక్కచేయకుండా వరంగల్ సభలో పాల్గొనేందుకు తరలివచ్చిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని. పొన్నాల లక్ష్మయ్య పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి 28 సాక్ష్యం న్యూస్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె.వీరబ్రహ్మాచారి, వ్యవసాయ శాఖ, సహకార శాఖ, ఐకెపి, పౌరసరఫరాల శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ,





మార్కెటింగ్, రవాణా సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల లో వేగం పెంచాలని సెంటర్లలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ప్యాడి క్లీనర్ ఎలక్ట్రానిక్ సంబంధిత మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలని, సూచించారు కేంద్రాల నిర్వహణ రైతులకు సౌకర్యాలు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు జిల్లాలో విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు, ఈ సమావేశంలో డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఎస్ఓ మరియన్న, వ్యవసాయ శాఖ ఏడి ఏ మురళి, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, మెప్మా విజయ, నలిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్,రోహిత్ సింగ్

జనగామ, ఏప్రిల్ 28, (సాక్ష్యం న్యూస్): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లు సంబంధింత అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్,ఆర్డీవో వెంకన్న లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు సమస్యల గురించి వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన వారి నుండి వివరాలను తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనాటి గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులలో కొన్నింటి వివరాలు స్టేషన్ ఘనపూర్ మండలానికి కి చెందిన బి. లత అనే మహిళ వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంది. పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామం కి చెందిన ఆలేటి ఎల్లమ్మ అనే మహిళ తన వ్యవసాయ భూమి కి సంబందించిన సమస్య ను పరిష్కరించాలని కోరింది. రఘునాథ్ పల్లి కి చెందిన అంబికా తాను ఒంటరి మహిళా అని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా తనకు ఏదైనా ఉ



పాధి కల్పించాలని దరఖాస్తు చేసుకున్నది. జనగామ పట్టణం లోని కుర్మవాడ కి చెందిన పర్శ సాయి అనే దివ్యంగుడు తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని అలాగే, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని వినతి సమర్పించాడు. బచ్చన్నపేట మండలం దబ్బా గుంట పల్లి కి చెందిన నరేందర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్య లు తీసుకోవాలని కోరాడు. జనగామ మండలం చౌడరాం కి చెందిన ముక్క కుమారస్వామి అనే వ్యక్తి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరాడు. గ్రీవెన్స్ కి వివిధ సమస్యలపై నేడు 58 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు సంబంధింత అధికారులను ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మన్సూర్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 28(సాక్ష్యం న్యూస్) వైస్ ఛైర్మన్ మానేజింగ్ డైరెక్టర్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ %ఢ% చైర్ పర్సన్. వారి అనుమతితో మే నెల 1 నుండి 6జూన్ వరకు నిర్వహించబోయే వేసవి క్రీడా శిక్షణ శిబిరాల కేటాయింపు వివరములు ఇందువెంట జత పరుచనైనది. ఈ క్యాంప్ నిర్వహణకై మొత్తం 14 రాగా అందులో నుండి వారి వారి అర్హతలను, శిబిరం యొక్క ప్రదేశాని బట్టి, కొత్త వారికి, గ్రామీణ ప్రాంతం వారికి ప్రాముఖ్యాన్ని ఇస్తూ 10 శిబిరాలను కేటాయించడం జరిగినది.

రాబోయే వేసవి సెలవులలో, ఈ శిక్షణ శిబిరాలను ఉ పయోగించుకొని ఆసక్తి కలిగిన క్రీడలో తమ నైపుణ్యాలను తీర్చి దిదుకొనే విధముగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తుల. రవి, ములుగు జిల్లా వారు కోరుతున్నారు. ప్రవేశాల కొరకై సంబందిత శిబిరము ఇంచార్జ్ లను ఫోన్ ద్వార గాని లేదా వ్యక్తిగతంగా గాని సంప్రదించగలరు. సహకార సమాచారం కొరకై 7330326241 నందు సంప్రదించ గలరు. పైన తెలిపిన విషయమును మీ అమూల్య దృశ్య/ శ్రవణ మాద్యమాలలో ప్రచురించి/ ప్రసారం చేసి బాలబాలికలలో మరియు యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభకు ఈ వేసవి శిక్షణా శిబిరాల ద్వారా పదును పెట్టుకునేలా మీ సహకారాన్ని అందించగలరని కోరారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య

పాలకుర్తి, ఏప్రిల్ 28, (సాక్ష్యం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య ముందుకు సాగుతున్నారు. మృతుడు గాదెపాక కుమార్ కుటుంబానికి మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీకి చెందిన గాదెపాక కుమార్ అనారోగ్యంతో ఈ నెల 16 వ తేదీన మృతి



చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ఆదివారం కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య కోమలత, కుమారులు లోకేష్, రాజేష్, సోదరులు క్రిష్ణ యాకయ్య, మహేందర్, సుధాకర్, తల్లి ఐలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్, గాదెపాక భాస్కర్, ఎడవెల్లి పురుషోత్తం, ఎండి సలీం, ఎండి నజీర్, సలేంద్ర సంపత్ యాదవ్, ఎండి యాకుబ్, రెహమాన్,ఆకుల నాగరాజు, గాయాల ఎల్లయ్య, గడపురం భాస్కర్, పసులాది ఐలయ్య, గాదేపాక శ్రీధర్, గాదెపాక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన కేసీఆర్

### రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే విమర్శలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగురు యాకయ్య గౌడ్

పాలకుర్తి, ఏప్రిల్ 28 (సాక్ష్యం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన వజ్రోత్సవ సభలో తెలంగాణ కోసం ఉద్యమించిన ఉ



ద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ ను, మలిదశ తొలి అమరుడు శ్రీకాంత్ చారిని మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ స్మరించడం బిఆర్ఎస్ పార్టీ పతనానికి నాంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ గౌడ్ తో కలిసి యాకయ్య గౌడ్ మాట్లాడారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేక కేసీఆర్ తప్పుడు ఆరోపణలు చేశారని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి వెనుకబడిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక స్థితి మెరుగుపడింది, అనేక సంక్షేమ పథకాలు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, పేద ప్రజలకు సన్న బియ్యం లాంటి పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కేసీఆర్ సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల సామర్థ్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని తక్కువ చేసేలా ఉన్నాయని, ఇది రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. కేసీఆర్ కాంగ్రెస్‌ను విమర్శించే ముందు, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, నిరుద్యోగం, ఉ ద్యమకారులను మోసం, రైతుల సమస్యలను గుర్తుంచుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవినీతి ఆరోపణలు టిఆర్ఎస్ నాయకులు మర్చిపోయారని విమర్శించారు. కేసీఆర్ వ్యాఖ్యలు రాజకీయ లబ్ధి కోసం చేసిన దుష్ప్రచారంలా ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత, ప్రజల్లో గందరగోళం సృష్టించడం ద్వారా తిరిగి రాజకీయ ఆధిపత్యం సాధించాలన్న దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, గృహ జ్యోతి, పేద ప్రజలకు సన్న బియ్యం వంటివి ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చాయి. ఈ విజయాలను కేసీఆర్ కెసిఆర్ కు కనబడడం లేదా అని ఎద్దేవ చేశారు. రాజకీయ నాయకులు అసత్యాలు, వివాదాస్పద వ్యాఖ్యలకు బదులుగా, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ సానుకూల సూచనలు చేయవలసినది పోయి బాధ్యతను స్మరించి మాట్లాడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంగి ఎంకన్న యాదవ్, అనుముల అంజి రావు, నారగోని ఎల్లయ్య గౌడ్ తదితరలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ జర్నలిస్టుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 28, (సాక్ష్యం న్యూస్) జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. సోమవారం అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా అధ్యక్షులు పిండిగ వెంకట్, సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన 26 మందికి కొవ్వొత్తులతో నివాళి అర్పించి మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడి ఒక నీచమైన చర్య అని మండిపడ్డారు. భారత దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉ గ్రవాదులు పహల్గాంలో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం అమానుషమన్నారు. ఇలాంటి దాడులతో భారతీయ స్ఫూర్తిని చెదరగొట్టలేరన్నారు. ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా మతోన్మాద ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులతోపాటు మారుతి శ్రీనివాస్, షాబీర్ పాషా, వాసు, ప్రేమ్ కుమార్, లెనిన్, శ్రీను, పులిపాటి పాపారావు, శ్యామ్, సత్యనారాయణ, రాబిన్ కుమార్, కిరణ్, దాసరి వెంకట్, తదితరులు, పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి ..ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 28,( సాక్ష్యం న్యూస్) కోడిపందాలు,పేకాట,బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు . సోమవారం ఆయన దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్రాష్ట్ర



దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి , సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



## తిరుమలలో చెప్పల తిప్పలకు చెక్

### ర్యాక్ నంబర్ ఆధారంగా చెప్పులు భద్రం
### టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి

తిరుమల,ఏప్రిల్28(సాక్ష్యం): తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళే భక్తులు ఎవరూ చెప్పులు ధరించరు. తిరు మాఢ వీధులలో కూడా భక్తులు చెప్పులు వేసుకుని నడవరు. శ్రీవారి ఆలయ పరిసరాలు, అన్నదానం ప్రాంతాలను భక్తులు అంత పవిత్రంగా భావిస్తారు. దీంతో తిరుమల వచ్చిన భక్తులకు చెప్పులు ఎక్కడ వదలాలి అన్నది పెద్ద టాస్క్ అని చెప్పాలి. అందుకోసం తిరుమలలోని పలు రద్దీ ప్రాంతాలలో టీటీడీ చెప్పుల స్టాండ్లు ఏర్పాటు చేసింది. రాంబగీచా, అన్నదానం, ఏటీసీ సర్కిల్, కళ్యాణకట్ట తదితర ప్రాంతాలలో చెప్పుల స్టాండ్?లు ఉన్నాయి. అయినా తిరుమలలో చాలా ప్రాంతాలలో చెప్పులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంటాయి. చెప్పుల స్టాండ్లు చూస్తే అదో పద్మవ్యూహాన్ని తలపిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. అక్కడ చెప్పులు వదలడమేగాని తిరిగి వాటిని మనం కనుక్కోవడం అసాధ్యం.దీంతో.. ఈ చెప్పుల సమస్యపై టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి దృష్టి సారించారు. చెప్పుల సమస్యకు శాశ్వత పరిష్కారం ఆలోచించారు. ప్రస్తుతం టీటీడీ ఉచిత లగేజి కౌంటర్లో ఉపయోగించే ఆర్ఎఫ్ఐడి సిస్టం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఏటీసీ సర్కిల్లో ఒక కౌంటర్ను ఏర్పాటు చేశారు. కౌంటర్ పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల చెప్పులు వదిలి వెళ్లేటప్పుడు వారి ఫోటోతోపాటు మొబైల్ నెంబర్ ఫీడ్ చేసి స్లిప్ ఇస్తారు. చెప్పులను ఆర్ఎఫ్ఐడి ఉన్న బ్యాగ్ లో వేసి ర్యాక్ నెంబర్ ఆధారంగా స్కాన్ చేసి భద్రపరుస్తారు. భక్తులు దర్శనం అయ్యాక తిరిగి వచ్చి స్లిప్ చూపిస్తే స్కాన్ చేసి కౌంటర్లో, ఏ వరుసలో ఏ ర్యాక్లో ఆనంబర్ గల చెప్పులు ఉన్నాయో ఈజీగా గుర్తించి భక్తులకు తిరిగి అందిస్తున్నారు సిబ్బంది. అటు భక్తులను, ఇటు టీటీడీ సిబ్బంది నుంచి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 98 శాతం మంది భక్తులు తమ చెప్పులను తిరిగి తీసుకువెళుతున్నామని చెప్పారు. దీంతో నూతన విధానం విజయవంతంగా అమలవుతోందని, మరో నాలుగు ప్రాంతాలలో ఇదే తరహాలో చెప్పుల కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి తెలిపారు.



## కూటమి ఖాతాలో తుని మున్సిపాలిటీ

### చైర్పర్సన్గా నార్ల భువన సుందరి ఎన్నిక

కాకినాడ,ఏప్రిల్28(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్రంలోని పెద్దదైన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మొదలు..పలు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు.. కూటమి ఖాతాలో పడిపోతున్నాయి.. ఇప్పుడు కాకినాడ జిల్లా తుని మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది.. ఎన్నికల అధికారి సమక్షంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది.. ఎన్నికకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరిన 17 మంది హాజరు అయ్యారు.. వైసీపీలో ఉన్న 11 మంది కౌన్సిలర్లు ఎన్నికకు దూరంగా ఉన్నారు.. దీంతో, చైర్పర్సన్ గా నార్ల భువన సుందరిని, వైస్ చైర్మన్ గా ఆచంట సురేష్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సభ్యులు.. ఎన్నిక అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేశారు.. ఎమ్మెల్యే యనమల దివ్య సమక్షంలో బాధ్యతలు చేపట్టిన చైర్మన్ భువన సుందరి, వైస్ చైర్మన్ ఆచంట సురేష్.. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి కౌన్సిలర్లు టీ–డీపీలో చేరారని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కూటమి లక్ష్యం అని.. చైర్మన్ ఆధ్వర్యంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చి అభివృద్ధి దిశగా కృషి చేస్తామని అన్నారు తుని ఎమ్మెల్యే యనమల దివ్య.

## టిడిపి ఖాతాలో పడ్డ గుంటూరు మేయర్

### మేయర్గా కోవెలమూడి రవీంద్ర ప్రమాణం

గుంటూరు,ఏప్రిల్28(సాక్ష్యం): గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా కోవెలమూడి రవీంద్ర విజయం సాధించారు.. టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అభ్యర్థిగా మేయర్ ఎన్నికల బరిలోకి దిగిన కోవెలమూడి రవీంద్ర.. 34 ఓట్లతో గెలుపొందరు.. కోవెలమూడి రవీంద్రకు అనుకూలంగా 34 ఓట్లు– రాగా.. వైసీపీ తరపున పోటీకి దిగిన అచ్చాల వెంకట రెడ్డికి 27 ఓట్లు మాత్రమే వచ్చాయి.. దీంతో.. గుంటూరు మేయర్ ఎన్నిక కోసం నిర్వహించిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో.. మేయర్ గా కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు.. మేయర్ ఎన్నిక సందర్భంగా కార్పొరేషన్ వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌన్సిల్ లో మొత్తం 63 మందిలో 32 ఓట్లు సాధిస్తే మేయర్ పీఠం దక్కించుకోవచ్చు. కానీ, కూటమి అభ్యర్థిగా 34 ఓట్లు– వచ్చాయి.. దీంతో టీ–డీపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది.. ఆ తర్వాత కోవెలమూడి రవీంద్రతో మేయర్గా ప్రమాణస్వీకారం చేయించారు..

గుంటూరు మేయర్ ఎన్నికపై కృష్ణా– గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రత్యేక సమావేశం ద్వారా జీఎంసీ కొత్త మేయర్ గా టీ–డీపీకి చెందిన కోవెలమూడి రవీంద్ర ఎన్నికవడం సంతోషంగా ఉంది అన్నారు.. టీ–డీపీలో మొదటినుంచి కష్టపడిన వ్యక్తి కోవెలమూడి.. అలాంటి వ్యక్తి మేయర్ అవకాశం పార్టీ ఇవ్వడం అందరికీ ఆనందంగా ఉందన్నారు.. టీ–డీపీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు అందరూ కలిసికట్టు–గా పనిచేశారని అభినందించారు ఆలపాటి రాజేంద్రప్రసాద్.. మరోవైపు.. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మేయర్ గా కోవెలమూడి రవీంద్ర గెలవడం ఆనందంగా ఉందన్నారు.. గత ఇరవై ఏళ్లుగా కోవెలమూడి పార్టీకోసం కష్టపడ్డారు. నిజమైన కార్యకర్తకు పదవి లభించింది. అభివృద్ధిలో ముందుకువెళ్లాలన్నదే మా లక్ష్యం. అందులో భాగంగానే ఈ మార్పు. ఎమ్మెల్యేలు, ఎంపీ, కార్పొరేటర్లు అందరం కలిసి గుంటూరు అభివృద్ధికి కలిసిమెలిసి పనిచేస్తామని వెల్లడించారు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్..

## కుప్పంలో మారి సమీకరణాలు

### టిడిపి వశమైన మున్సిపాలిటీ
### మున్సిపల్ చైర్మన్గా సెల్వరాజు ఎన్నిక

చిత్తూరు,ఏప్రిల్28(సాక్ష్యం): చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తెలుగుదేశం పార్టీ ఇచ్చింది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినిధ్యం వహిస్తోన్న కుప్పం నియోజకవర్గం పరిధిలో ఉన్న కుప్పం మున్సిపాలిటీని టీడీపీ తన ఖాతాలో వేసుకుంది .. చివరి నిమిషంలో చోటు– చేసుకున్న అనూహ్య పరిణామాలతో టీడీపీ ఖాతాలోకి కుప్పం మున్సిపల్ చైర్మన్ పీఠం చేరిపోయింది.. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక చివరి నిమిషంలో.. వైసీపీ నుండి టీ–డీపీ గూటికి చేరుకున్నారు నలుగురు కౌన్సిలర్లు.. దీంతో.. టీడీపీకి మద్దతు తెలిపిన సభ్యుల సంఖ్య 15 మందికి చేరింది.. 6 వార్డు నుంచి ప్రానిధ్యం వహిస్తోన్న వన్నియకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన సెల్వరాజు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.. కుప్పం మున్సిపాలిటీ– తమ ఖాతాలో పడడంతో.. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సంబరాలు చేసుకున్నారు కూటమి నేతలు.. కుప్పం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వేళ చివరి నిమిషంలో వైసీపీకి షాక్ ఇచ్చారు కౌన్సిలర్లు.. వైసీపీ నుండి టీ–డీపీలో చేరారు నలుగురు కౌన్సిలర్లు.. టీ–డీపీకి 14 మంది కౌన్సిలర్లు మద్దతు తెలపగా.. వైసీపీ నుండి ఎనిమిది మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరు అయ్యారు.. మొత్తం 14 కౌన్సిలర్లు.. ఎమ్మెల్సీ ఓటు– కలసి 15 ఓట్లతో కుప్పం మున్సిపాలిటీ– చైర్మన్ ఎన్నికలో విజయం సాధించింది టీ–డీపీ.. 5వ వార్డుకు చెందిన వన్నియకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన సెల్వరాజు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.. దీంతో.. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సంబరాలు చేసుకున్నారు కూటమి నేతలు.

# ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు

### ఇప్పుడు క్వాంటమ్ కంప్యూర్స్ రాబోతున్నాయి
### విల్ కాలేజీ క్యాంపస్లో చంద్రబాబు ప్రసంగం

అమరావతి,ఏప్రిల్28(సాక్ష్యం): తాను ఐటి గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్య పోయారని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీ పూర్తి చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు. స్టార్టప్ కంపెనీల కోసం వి–లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారన్నారు. మే 2న ప్రధానమంత్రి మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్మెంట్లు వస్తున్నాయి. మీరు ఉద్యగంలో సంతృప్తి చెందవద్దు.. కొత్త సంస్థలు స్థాపించండి. సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా తెలుగోళ్లు, భారతీయులే. తీవ్రవాదం సమస్యలు భారత్ను ఏమీ చేయలేవు' అని చంద్రబాబు అన్నారు. వచ్చేనెల 2న ప్రధాని మోడీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని రాక కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తోంది ఏపీ ప్రభుత్వం .. లక్షలాదిగా రైతులు, ప్రజలు తరలి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.. సెక్రటేరియట్ వెనుక స్థలంలో అతిపెద్ద సభ ఏర్పాటు చేస్తున్నారు.. ఆ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు..అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని మోడీని సీఎం స్వయంగా ఆహ్వానించారు.. సభకు ప్రధాని మోడీ, మధ్యాహ్నం 3:25కి వస్తారు.. 3:32కి వేదిక మీదకు వస్తారు.. 3:50కి 11 నిముషాల అమరావతి పనుల వీడియో ప్లే అవుతుంది.. 4:05 నుంచి 40 నిముషాలు ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తారు.. ఆ తరువాత ప్రధాని నరేంద్ర మోడీ బయల్దేరి వెళ్తారు? అయితే? మోడీ రాక సమయంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు ఉంటాయి.. అలాగే రైతులు చేరుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సీఎం ఆదేశించారు. ఇకపై ప్రధాని మోడీ పర్యటన పూర్తయ్యే వరకు ప్రతీరోజూ సీఎం సమీక్షలు నిర్వహించనున్నారు..ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు.



## జీవీఎంసీ మేయర్గా పీలా ఏకగ్రీవం

### ఎన్నికను బహిష్కరించిన వైసిపి

విశాఖపట్టణం,ఏప్రిల్28(సాక్ష్యం): గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ మేయర్గా టీడీపీకి చెందిన పీలా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. శ్రీనివాసరావు పేరును జనసేన ప్రతిపాదించగా.. బీజేపీ బలపరిచింది.. పీలా అభ్యర్థిత్వాన్ని ముక్తకంఠంతో ఆమోదించింది కౌన్సిల్.. ఇక, మేయర్ ఎన్నికలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది..

నూతన మేయర్ పీలా శ్రీనివాసరావుతో ప్రమాణం చేయించారు విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్.. దీంతో, ఏపీలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీపై జెండా ఎగరేయాలన్న టీ–డీపీ కల ఎట్టకేలకు నెరవేరింది. ఏడాది కాలపరిమితి కోసం జరుగుతున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించారు.. మేయర్ అభ్యర్థిగా ఎ÷–లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ పేరును టీ–డీపీ అధిష్టానం ఖరారు చేసింది. పార్టీ బీఫార్మ్ ను పీలాకు అందజేశారు నగర పార్టీ అధ్యక్షుడు గండిబాబ్జీ. ఈ రోజు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది.. 98 వార్డులతో వున్న మహా విశాఖ నగర పాలక పీఠం దక్కించుకోవడం రాజకీయ పార్టీలు కీలకంగా భావిస్తాయి.

8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి వున్న స్టీల్??? సిటీ– పై పట్టు– సాధించాలంటే మేయర్ పీఠం కీలకం. తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి విశాఖ కంచుకోటే అయినప్పటికీ స్థానిక సంస్థలపై ఆజిమాయిషీ చేసే ఛాన్స్ లభించలేదు. 2011లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 వార్డులు గెలుచుకుని మేయర్ పీఠం దక్కించుకుంది. నలుగురు ఎమ్మెల్యేల బలం వుండి కూడా టీ–డీపీ 28 స్థానాలకు పరిమితం అయింది. ఇక, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లోకల్ బాడీస్ నాయకత్వం మార్పు అనివార్యం అయింది. ఆ జాబితాలో జీవీఎంసీ చేరగా అనూహ్యమైన రాజకీయ పరిణామాలు, క్యాంప్ రాజకీయాలు జరిగాయి. వైఎస్సార్సీపీ, కూటమి పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించడంతో హై–టె–న్షన్ వాతావరణం నెలకొంది. మ్యాజిక్ ఫిగర్ 74 కోసం ఆఖరి నిముషం వరకు ఊగి సలాట కొనసాగడంతో ఫలితం తీవ్ర ఉత్కంఠకు గురిచేసింది. మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ కుమార్తె, 6వ వార్డు కార్పోరేటర్ లక్ష్మీ ప్రియాంక ఓటు–తో కూటమి గ–÷–టటె–క్కింది. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నాలుగేళ్ల గ్రేటర్ విశాఖ మేయర్ గా పనిచేసిన గొలగాని హరివెంకటకుమారి పదవిని కోల్పోయారు. ఇక, డిప్యూటీ– మేయర్ జియ్యాన్ని శ్రీధర్ పైన నో కాన్ఫిడెన్స్ మోషన్ సక్సెస్ చేసింది కూటమి. దీంతో మేయర్, డిప్యూటీ– మేయర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ముందుగా మేయర్ ఎలక్షన్ జరుగుతుంది. మొదటి నుంచి ప్రచారంలో వున్న పీలాశ్రీనివాస్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఉత్త రాంధ్ర పర్యటనలో ముఖ్యమంత్రి దగ్గరకు పీలాను తీసుకు వెళ్లిన ఎమ్మెల్యేలు ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం లభింపజేసుకున్నారు. ఈ రోజు పీలా శ్రీనివాసరావును ఏకగ్రీవంగా మేయర్గా ఎన్నుకున్నారు.



## గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు

### పోర్టు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు
### మార్చి 2026 నాటికిపూర్తి చేసేలా లక్ష్యం
### మచిలీపట్లనం పోర్టు పనులు పరిశీలించిన మంత్రులు

మచిలీపట్నం,ఏప్రిల్28(సాక్ష్యం): గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రులు అన్నారు. ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు భాగస్వామిగా మారబోతోందన్నారు. పోర్టు పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటా యన్నారు. మచిలీపట్నంలో పోర్టు పనులను మంత్రులు కొల్లు రవీంద్ర , బీసీ జనార్దన్ రెడ్డిలు పరిశీలించారు.

ఈ సందర్భంగా పోర్టు నిర్మాణ స్థితిని మంత్రులకు కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ క్రమంలో సోమవారం మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నాలుగు బెర్తుల పనులు, రోడ్డు పనులు, విజయవాడకు అనుసంధానించే పనులు 40 శాతం పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోర్టు పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని, మరోవైపు బందరులో టూరిజం హబ్ ఏర్పాటు పనులు చేస్తున్నామని, సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితి పొడిగింపు చేశాం అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని, హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయి కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని మంత్రి చెప్పుకొచ్చారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షించారు. మార్చి 2026 నాటికి ఫిషింగ్ హార్బర్ను పూర్తి చేయాలనే లక్ష్యంతో 2వ సారి కాలపరిమితి పొడిగింపు చేశాం. దాదాపు రూ.3500 కోట్లతో ఈ 9 ఫిషింగ్ హార్బర్లు అన్ని పూర్తి చేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్గా తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయి. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై మేము ప్రతీ నెలా సమీక్షలు చేస్తున్నాం. స్థానిక మంత్రి, కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. మార్చి 2026కు ఫిషింగ్ హార్బర్ను పూర్తి చేసి, ప్రజలకు అంకితం చేస్తాం. సీ మౌత్ సమస్యపై టెక్నికల్గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం. అది వచ్చే 45 రోజుల్లో వస్తోంది, వచ్చిన తర్వాత సీ మౌత్ను కూడా పూర్తి చేస్తాం' అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు.

## మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

### రెండు వారాలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,ఏప్రిల్28(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.. అయితే, దీనిపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగనున్నట్టు– సుప్రీంకోర్టు పేర్కొంది.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణ కొనసాగనుంది..

కాగా, ఆంధ్రప్రదేశ్లో ఇప్పుడు సంచలనంగా మారిన లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు ఎంపీ మిథున్ రెడ్డి.. మరోవైపు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది ఏపీ సీఐడీ.. దీంతో, సీఐడీ దాఖలు చేసిన కౌంటర్ ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు మిథున్ రెడ్డి తరఫు న్యాయవాది.. ఇక, లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి సీఐడీ ముందు విచారణకు హాజరయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ .. మిథున్ రెడ్డి విచారణ సందర్భంగా సరిహద్దుల్లో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయని పేర్కొన్నారు అభిషేక్ సింఘ్వీ..



ఎంపీ మిథున్రెడ్డి ముందస్తు బెయిల్పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం విదితమే.. మద్యం స్కామ్ కేసులో మిథున్ రెడ్డిని 8 గంటల పాటు– విచారించారు సిట్ అధికారులు.. మిథున్ రెడ్డి స్టేట్మెంట్ రికార్డు చేసి, సంతకాలు తీసుకున్నారు.. విచారణలో సిట్ కీలక సమాచారం రాబట్టినట్లుగా తెలుస్తోంది. లిక్కర్ పాలసీ రూపకల్పన, ఈ వ్యవహారంలో మిథున్ రెడ్డి పాత్ర, అదాన్ డిస్టిలరీ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్లపై మిథున్ రెడ్డిని ప్రశ్నించినట్లు– సమాచారం.. అయితే, ఇదంతా ఓ కట్టు–కథ, గతంలో కూడా అనేక ఆరోపణలు చేశారని సిట్ విచారణ తర్వాత పేర్కొన్నారు మిథున్ రెడ్డి.. గనుల్లో అవకతవకలు జరిగాయన్నారు, ఏ ఒక్క ఆరోపణ కూడా ఇప్పటి వరకు ప్రూవ్ కాలేదన్నారు. తమ సొంత భూమిని అటవీభూమి అంటూ ఆరోపణలు చేశారని ఎంపీ మిథున్రెడ్డి ఫైర్ అయిన విషయం విదితమే.. మద్యం కేసు కూడా రాజకీయ వేధింపుల్లో ఒక భాగమేనన్నారు. ఇక, బెయిల్ పిటిషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇంకేమీ మాట్లాడలేనని ఎంపీ మిథున్రెడ్డి పేర్కొన్నారు.

## ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వైకాపా: నిమ్మల

ఏలూరు,ఏప్రిల్28(సాక్ష్యం): ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు– అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

## ప్రభుత్వ విధానాలు ఎండగట్టేలా ప్రజల్లోకి.. పార్టీ ప్రతినిధులకు సజ్జల సూచన

అమరావతి,ఏప్రిల్28(సాక్ష్యం): పార్టీ ఆలోచనలు, విధానాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రత్యర్థులకు దీటుగా ఎలా తీసుకెళ్లాలనే అంశాలను అర్థం చేసుకుని ముందుకెళ్లాలని వైసిపి కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధికార ప్రతినిధులతో సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రధాన కార్యదర్శులు గడికోట శ్రీకాంత్రెడ్డి, పూడి శ్రీహరి పాల్గొన్నారు. మీడియా ద్వారా ప్రజలను



భ్రమల్లో పెట్టి బలమైన అత్యంత శక్తిమంతమైన దురాలోచన చేయగలిగే ప్రత్యర్థిని ఎదుర్కొంటున్నామని సజ్జల తెలిపారు. ప్రతి అంశంపై అవగాహన పెంచుకుంటే స్మార్ట్ఫోన్ సాయంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లొచ్చని తెలిపారు. పార్టీ అధికార ప్రతినిధులుగా అవగాహన అవసరమని, చంద్రబాబు ఏమి చేసినా చారిత్రక అవసరం అన్నట్లు– మీడియాతో ప్రచారం చేస్తున్నారని, ఎక్కువగా ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు పెట్టు–కుని ఫేక్ ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు. వక్ఫ్ బిల్లును వైసిపి వ్యతిరేకించిందని, దాన్ని కూడా తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. అనేక స్కాములు చేస్తూ ఆధారాలు ఉన్నా వాటిని బయటకు రానీయకుండా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రాజెక్టులు వచ్చినా రాకపోయినా అడ్వాన్సులు పేరిట దోచుకుంటున్నారని ఆరోపించారు. అపోహలు, అనుమానాలతో వైసిపికి దూరమైన వారిని దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పేరుతో చంద్రబాబు ఆడుతున్న వికృత క్రీడను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని వైసిపి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి అన్నారు. ప్రజా తీర్పుతో గెలిచిన వారిని పార్టీ ఫిరాయించేలా చేసి పదవులు దక్కించుకుంటే వాటికి విలువ ఉంటు–ందా? అని ప్రశ్నించారు. కుప్పంలో బలం లేకపోయినా టిడిపి గెలిచిందంటే అంతకంటే అన్యాయం మరొకటి లేదని అన్నారు. దౌర్జన్యాలు, దాడులతో వైసిపి నాయకులను బెదిరిస్తున్నారన్నారు.



# 35 బంతుల్లోనే శతకం..

## చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశి

గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశి విధ్వంసం సృష్టించారు. ఈ 14 ఏళ్ల బాలుడు కేవలం 35 బంతుల్లోనే శతకం సాధించాడు. ఈ శతకంతో వైభవ్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన 100 పరుగులు చేసిన భారతీయుడిగా నిలిచాడు. వైభవ్ సూర్యవంశి ముందుగా ఈ ఐపీఎల్ సీజన్‌లో అత్యంత వేగంగా ఫిఫ్టీ సాధించాడు. వైభవ్ కేవలం 17 బంతుల్లోనే అర్ధశతకం చేశాడు. అనంతరం కూడా ఈ 14 ఏళ్ల ఆటుగాడి బ్యాట్ నుంచి పరుగుల వేగం తగ్గలేదు. వైభవ్ తరువాతి 18 బంతుల్లో తన శతకాన్ని పూర్తి చేశాడు. వైభవ్ కేవలం 35 బంతుల్లో తన శతకాన్ని పూర్తి చేశాడు. ఈ శతకంతో వైభవ్ ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించాడు. వైభవ్ సూర్యవంశి కంటే ముందు క్రిస్ గేల్ మాత్రమే ఉన్నాడు, అతను 30 బంతుల్లో శతకం చేశాడు.వైభవ్ సూర్యవంశి శతకంతో ఒక కొత్త రికార్డు కూడా నమోదైంది. వైభవ్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత చిన్న వయస్సు గల ఆటగాడు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఎంపికైనప్పటి నుంచి వైభవ్ వైరల్ అవుతూ ఉన్నాడు. శతకం సాధించి అత్యల్ప వయస్సులో 100 పరుగులు చేసిన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వైభవ్ సూర్యవంశి ఐపీఎల్‌లో రెండో అత్యంత వేగవంతమైన శతకం సాధించిన తర్వాత సహచర ఆటగాళ్లు నిలబడి ఈ ఆటగాడి ఆటకు చప్పట్లు కొట్టారు. అదే సమయంలో జట్టు మెంటార్ రాహుల్ ద్రవిడ్ కూడా తన వీల్‌చైర్ నుంచి నిలబడి వైభవ్ సూర్యవంశి ఇన్నింగ్స్‌ను ప్రశంసించాడు. రాహుల్ ద్రవిడ్ కాలు గాయ కారణంగా ఆయన వీల్‌చైర్‌లోనే ఉంటున్నారు. నడవలేకపోతున్నాడు . కానీ నేడు వైభవ్ సూర్యవంశి ప్రతిభ అతన్ని నిలబడి చప్పట్లు కొట్టేలా చేసింది. వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన సెంచరీ, యశస్వి జైస్వాల్ అద్భుతమైన అర్ధ సెంచరీతో, రాజస్థాన్ రాయల్స్ జైపూర్‌లో గుజరాత్ టైటాన్స్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించింది. వైభవ్ 38 బంతుల్లో 11 సిక్సర్లు, 7 ఫోర్లతో 101 పరుగులు చేశాడు. అదే సమయంలో, జైస్వాల్ 40 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 70 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇద్దరూ 166 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం ద్వారా గుజరాత్ వెన్ను విరిచారు. దీని కారణంగా రాజస్థాన్ కేవలం 15.5 ఓవర్లలో 210 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. గుజరాత్ తరఫున ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్ ఖాన్ ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు. అంతకుముందు, గుజరాత్ రాజస్థాన్‌కు 210 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. గుజరాత్ తరఫున గిల్ 50 బంతుల్లో 84 పరుగులు చేశాడు. జోస్ బట్లర్ కూడా అర్ధ సెంచరీ చేశాడు. బట్లర్ 26 బంతుల్లో 50 పరుగులు చేశాడు. రాజస్థాన్ తరఫున మహీష్ తీక్ష అత్యధికంగా 2 వికెట్లు పడగొట్టింది.

# రాజస్థాన్ రాయల్స్ విశ్వరూపం

## గుజరాత్ టైటాన్స్ పై ఎనిమిది వికెట్లతో ఘన విజయం

ఇప్పటికే ప్లే ఆఫ్ రేసు నుంచి ఎలిమినేట్ అయిన రాజస్థాన్ రాయల్స్ విశ్వరూపం ప్రదర్శించింది. గత మూడు మ్యాచ్‌ల్లో చేజింగ్ లో విఫలమైన ఆ జట్టు.. సోమవారం జరిగిన మ్యాచ్ లో మాత్రం రెచ్చిపోయింది. సొంతగడ్డ జైపూర్ లో జరిగిన మ్యాచ్ లో పర్యాటక గుజరాత్ టైటాన్స్ కు చుక్కలు చూపించింది. టీనేజర్ వైభవ్ సూర్యవంశీ లీగ్ లో సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (38 బంతుల్లో 101, 7 ఫోర్లు, 11 సిక్సర్లు) తో సత్తా చాటడంతో ఎనిమిది వికెట్లతో ఘన విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 209 పరుగులు చేసింది. శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (50 బంతుల్లో 84, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. మహీషా తీక్షణకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం సూర్యవంశీ జోరుతో ఛేదనలో రాయల్స్ కేవలం 15.5 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగులు చేసి సునాయాస విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ కు ఓపెనర్లు సాయి సుదర్శన్ (39), గిల్ చక్కని ఆరంభాన్ని అందించారు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడి పవర్ ప్లేలో 53 పరుగులు జోడించారు. ఇరువురు బౌండరీలతో డీల్ చేయడంతో స్కోరు బోర్డు పరుగులెత్తింది. దీంతో ఫస్ట్ వికెట్ కు 93 పరుగులు జోడించారు. ఈ దశలో భారీ స్కోరు కు ప్రయత్నించిన సుదర్శన్ ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన జోస్ బట్లర్ (26 బంతుల్లో 50 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు ఫిఫ్టీతో చెలరేగాడు. మరో ఎండ్ లో గిల్ కూడా గేర్ మార్చాడంతో పరుగులు వేగంగా వచ్చాయి. వీరిద్దరూ రెండో వికెట్ కు 74 పరుగులు జోడించడంతో మంచి పునాది పడింది. ఈక్రమంలో 29 బంతుల్లోనే ఫిఫ్టీ చేసుకున్న గిల్.. సెంచరీకి చేరువైన తరుణంలో ఔటయ్యాడు. ఆ తర్వాత మరింత దూకుడుగా ఆడిన బట్లర్.. 26 బంతుల్లో ఫిఫ్టీ చేసి సూపర్ ఫినిషింగ్ ఇచ్చాడు. అరంగేట్రం నుంచి దూకుడుగా ఆడుతూ, ఆకట్టుకుంటున్న వైభవ్.. ఈ మ్యాచ్ లో విశ్వరూపం ప్రదర్శించాడు. ఆరంభం నుంచే ధాటిగా ఆడాడు. దీంతో స్కోరు బోర్డు వేగంగా పరుగెలెత్తింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (40 బంతుల్లో 70 నాటౌట్, 9 ఫోర్లు, 2 సిక్సర్లు), వైభవ్ చెలరేగడంతో పవర్ ప్లేలో 87 పరుగులు వచ్చాయి. అంతకుముందే 17 బంతుల్లోనే ఫిఫ్టీ ని వైభవ్ బాదాడు. ఆ తర్వాత కూడా చెలరేగి ఆడుతూ, మరో 18 బంతుల్లో ఐపీఎల్లో తొలి సెంచరీ చేసి, ఈ ఘనత సాధించిన అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచాడు. మరో ఎండ్ లో జైస్వాల్ కూడా ధాటిగా ఆడి, 31 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. తొలి వికెట్ కు 71 బంతుల్లోనే 166 పరుగులు జోడించాక, వైభవ్ వెనుదిరిగాడు. ఆ తర్వాత నితీశ్ రాణా (4) విఫలమైనా, కెప్టెన్ రియాన్ పరాగ్ (32 నాటౌట్) తో కలిసి జట్టును జైస్వాల్ విజయతీరాలకు చేర్చాడు.



# టీ20 క్రికెట్ లో భాగస్వామ్యాలకు ప్రాధాన్యత

## ఆది అందరూ మరిచిపోయారు విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు

ఈ సీజన్ ఐపీఎల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అదరగొడుతోంది. వరుసగా 6 అవే మ్యాచ్ లు గెలుపొంది కొత్త రికార్డును నెలకొల్పింది. 18 ఏళ్ల ఐపీఎల్ కెరీర్ లో ఈ ఘనత సాధించిన మరో జట్టు లేదనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఈ విజయంలో అటు బ్యాటింగ్ లో విరాట్ కోహ్లీ, క్రునాల్ పాండ్యా, ఇటు బౌలింగ్ లో భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్ వుడ్ సత్తా చాటారు. మ్యాచ్ అనంతరం కోహ్లీ మాట్లాడుతూ.. టీ20 క్రికెట్ లో భాగస్వామ్యాల ఇంపార్టెన్స్ ను అందరూ మరిచిపోయారని పేర్కొన్నాడు. తన మటుకైతే, మ్యాచ్ కు తగినట్లుగా ఆటతీరును మలుచుకుని ఆడతానని పేర్కొన్నాడు.ఈ మ్యాచ్ లో 47 బంతుల్లో 51 పరుగులు చేసి, క్రునాల్ తో కీలక భాగస్వామ్యం కోహ్లీ నెలకొల్పాడు. ఒకదశలో 26/3 తో ఆర్సీబీ నిలిచిన దశలో వీరిద్దరూ కలిసి నాలుగో వికెట్ కు 119 పరుగులు జోడించి, మ్యాచ్ ను ఢిల్లీ నుంచి లాగేసుకున్నారు. 73 పరుగుల అజేయ ఇన్నింగ్స్ తో క్రునాల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ లో సమష్టి ఆటతీరుతోనే గెలుపొందామని కోహ్లీ పేర్కొన్నాడు. ముందుగా బౌలర్లు తమ పాత్రను పోషించి, ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేశారని కొనియాడాడు. భువీ, హేజల్ వుడ్ కీలక వికెట్లు తీశారని, సుయాశ్ శర్మ వికెట్లు తీయకపోయినా, ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడని, క్రునాల్ టైట్ బౌలింగ్ తో ఆకట్టుకున్నాడని కొనియాడు. ఈ మ్యాచ్ లో టాపార్డర్ విఫలమైన వేళ, క్రునాల్ సత్తా




చాటాడని, అతని నుంచి ఇలాంటి ఇన్నింగ్స్ ఆశించామని పేర్కొన్నాడు. ఈ మ్యాచ్ లో తను చాన్స్ లు తీసుకుంటానని చెప్పాడని, నన్ను స్ట్రైక్ రొటేట్ చేస్తే చాలని చెప్పినట్లు తెలిపాడు. ఇక బ్యాటింగ్ చివర్లో టిమ్ డేవిడ్, జితేశ్ శర్మ, రొమారియో షెఫర్డ్ లాంటి విధ్వంసక హిట్టర్లు ఉండటంతో మ్యాచ్ గురించి టెన్షనేమీ లేదని పేర్కొన్నాడు. తన ఇన్నింగ్స్ తో ఈ సీజన్ లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా నిలిచిన కోహ్లీ.. ఆరెంజ్ క్యాప్ ను, అత్యధిక వికెట్లు తీసిన హేజిల్ వుడ్ పర్పుల్ క్యాప్ ను సొంతం చేసుకున్నారు. మ్యాచ్ గెలిచిన తర్వాత కేఎల్ రాహుల్ ను టీజ్ చేస్తూ కాంతారా స్టైల్ సెలెబ్రేషన్స్‌ను కోహ్లీ చేశాడు. జట్టులో తన పాత్రపై స్పష్టమైన అవగాహన ఉందని, మూడు వికెట్లు పడిన తర్వాత మంచి భాగస్వామ్యాలు నెలకొల్పాలని చూసినట్లు క్రునాల్ వివరించాడు. ఈ మ్యాచ్ లో తొలి 20 బంతులు కాస్త కష్టపడ్డానని, ఈ దశలో కోహ్లీ తనను బ్యాక్ చేశాడని, ఈ ఇన్నింగ్స్ ఘనత అతనికే చెందుతుందని పేర్కొన్నాడు. ఇక బౌలింగ్ లోనూ కఠోర శ్రమ చేస్తున్నానని, ప్రతి మ్యాచ్ లో ఎకానమీకల్ బౌలింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించాడు. ఈ మ్యాచ్ లో గెలుపొందిన ఆర్సీబీ.. 7 విజయాలతో ప్లే ఆఫ్ బెర్తుకు అడుగు దూరంలో నిలిచింది. ఈ సీజన్ లో 7 విజయాలు సాధించిన తొలి జట్టుగా కూడా నిలిచింది.

# టీమ్ కాంబినేషన్ కోసమే టరాజన్‌ను ఆడించడం లేదు

### ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్ కెవిన్ పీటర్సన్

తమ టీమ్ కాంబినేషన్‌లో చోటు లేకపోవడంతోనే టీ నటరాజన్‌ను ఆడించడం లేదని ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్ కెవిన్ పీటర్సన్ అన్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 10.75 కోట్లు భారీ ధర పెట్టి నటరాజన్‌ను కొనుగోలు చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ అతనికి ఒక్క మ్యాచ్‌లో కూడా అవకాశం ఇవ్వలేదు. నటరాజన్‌కు బదులు ముఖేష్ కుమార్, మోహిత్ శర్మ, దుష్మంత్ చమీరాలను ఆడిస్తోంది.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ముఖేష్ కుమార్ వైఫల్యం ఢిల్లీ క్యాపిటల్స్ కొంపముంచింది. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న కెవిన్ పీటర్సన్‌ను నటరాజన్ గురించి ప్రశ్నించగా.. తనదైన శైలిలో బదులిచ్చాడు. తుది జట్టులో నటరాజన్‌ను ఎవరి ప్లేస్‌లో ఆడించాలో చెప్పాలని మీడియా ప్రతినిధులను ఎదురు ప్రశ్నించాడు. 'తుది జట్టులో మేం 12 మంది ఆటగాళ్లను మాత్రమే ఆడించగలం. అందులో ఒకరు ఇంపాక్ట్ ప్లేయర్. ప్రస్తుత పరిస్థితుల్లో నటరాజన్ ఏ ప్లేస్‌లో ఆడించాలో చెప్పండి.



మాకు సాయం చేసినవారు అవుతారు. నటరాజన్ టీమ్ అడిగిన ప్రతీది చేస్తున్నాడు. అతనే కాదు మా బెంచ్ ఆటగాళ్లంతా జట్టు కోసం తమ వంతు చేయాల్సింది చేస్తున్నారు. తమ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. అవకాశం వచ్చినప్పుడు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నారు. వేలంలో ఎంత డబ్బు ఖర్చు చేశామనేది అనవసరం. ఈ టోర్నీ పూర్తి డబ్బు మయంగా మారింది. ఫుట్‌బాల్ ప్రీమియర్ లీగ్‌లో ఇలా డబ్బుల గురించి మాట్లాడరు. ఆటగాడి అవసరం ఉంటే తుది జట్టులోకి తీసుకుంటాం. ప్రస్తుతం మేం మంచి స్థితిలో ఉన్నాం. జేక్ ఫ్రెజర్ బయటికి వెళ్తే ఫాఫ్ డుప్లెసిస్ జట్టులోకి వచ్చాడు. నట్టూ అవసరం ఉంటే ఖచ్చితంగా జట్టులోకి తీసుకుంటాం.'అని కెవిన్ పీటర్సన్ స్పష్టం చేశాడు.గత సీజన్ వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించిన నటరాజన్.. యార్కర్ల స్పెషలిస్ట్‌గా గుర్తింపు పొందాడు. 2020 నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడిన నటరాజన్.. ప్రతీ సీజన్‌లో సత్తా చాటాడు. గత సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడి 19 వికెట్లు పడగొట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫైనల్ చేరడంలో నట్టూ కీలక పాత్ర పోషించాడు. అయినా అతన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ రిటైన్ చేసుకోలేదు. వేలంలో భారీ ధర పలకడంతో వెనక్కి తగ్గింది. ఇప్పటి వరకు 61 మ్యాచ్‌లు ఆడిన నటరాజన్ 67 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా అతనికి పేరుంది.

# నా కొడుకు జోలికి రావొద్దు

## బుమ్రా వైఫ్ స్ట్రాంగ్ వార్నింగ్

ముంబయి ఇండియన్స్ స్టార్ పేసర్ సతీమణి సంజనా గణేశన్ నెటిజన్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తమ కుమారుడు అంగద్ బుమ్రాపై ట్రోల్స్ చేస్తున్న వారికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. వ్యక్తిగత వినోదం కోసం తమ కుమారుడి టాపిక్ తీసుకురావాల్సిన అసవరం లేదని మండిపడ్డారు. ఏడాదిన్నర వయసున్న పిల్లాడిపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. వాంఖడే వేదికగా ఆదివారం ముంబయి- లఖ్‌నవూ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ చూసేందుకు సంజనా, తమ కుమారుడు అంగద్‌తో కలిసి స్టేడియానికి వచ్చి సందడి చేశారు. అయితే బుమ్రా వికెట్ తీసినప్పుడు చిన్నారి అంగద్ చప్పట్లు కొడుతూ కనిపించాడు. ఈ వీడియో సోషలో మీడియాలో వైరల్‌గా మారింది. అయితే వీడియోలో అంగద్ ఎక్స్‌ప్రెషన్స్‌పై కొందరు నెటిజన్లు ట్రోల్స్ చేశారు. దీంతో సంజనా గణేశన్ ఫైర్ అయ్యారు. నెటిజన్ల విమర్శలకు స్పందిస్తూ ఓ పోస్ట్ చేశారు.మీ ఎంటర్టైన్మెంట్‌కు మా



కొడుకు ఓ టాపిక్ కాదు అంగద్‌ను సోషల్‌మీడియాకు దూరంగా ఉంచేందుకు నేను, జస్ప్రీత్ అనేక జాగ్రత్తలు తీసుకుంటాం. సోషల్ మీడియాలో కొందరు ఎంత నీచంగా ప్రవర్తిస్తారో మాకు తెలుసు. వేల కెమెరాలు ఉండే క్రికెట్ స్టేడియానికి మా బాబును తీసుకురావడం వల్ల వచ్చే చిక్కులను నేను అర్థం చేసుకోగలను. కానీ, బుమ్రాను సపోర్ట్ చేయడానికే స్టేడియానికి వచ్చాం. మా కొడుకు జాతీయ మీడియాలో లేదా సోషల్ మీడియాలో గానీ వైరల్ అవ్వాలన్న ఆసక్తి మాకు లేదు.జస్ట్ 3 సెకన్ల వీడియోతోనే కొంతమంది కీ బోర్డ్ వారియర్స్ అంగద్ ఎవరు? అతడి ప్రాబ్లమ్ ఏంటీ? అంటూ అవసరం లేని చర్చలు చేస్తున్నారు. మా బాబుకు వయసు ఏడాదిన్నర మాత్రమే. ఆ పసివాడిపై మీరు ట్రోల్స్ చేస్తుంటే, సమాజం ఎటు పోతుందోనని ఆందోళనగా ఉంది. మా కుమారుడి గురించి, మా జీవితాల గురించి మీకేం తెలియదు. అందుకే మాపై మీ సొంత అభిప్రాయాలు రుద్దడం సరైంది కాదు. కాస్త నిజాయతీగా ఉండండి. ఎదుటివారి పట్ల కరుణ, దయతో మెలగండి అని సంజనా పోస్ట్ షేర్ చేశారు.

# కోహ్లీతో నేను మాట్లాడింది అదే: ప్రీతి జింటా

ఐపీఎల్ 2025లో భాగంగా రీసెంట్ గా జరిగిన మ్యాచుల్లో పంజాబ్ కింగ్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడగా.. చిన్నస్వామి స్టేడియంలో పంజాబ్, ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆర్సీబీ విజయం సాధించాయి.



అయితే ఢిల్లీ స్టేడియంలో ఆర్సీబీ విజయం సాధించిన తర్వాత ప్రీతి జింటా - విరాట్ కోహ్లీ కలిసి ఏదో మాట్లాడుకున్నట్లుగా కనిపించారు. ఒకరి ఫోన్ ను మరొకరు చూపించుకుంటూ ముచ్చటించారు . తాజాగా తామిద్దరు ఏం మాట్లాడుకున్నారో ఆ సంభాషణను బయటపెట్టింది ప్రీతి జింటా. ఈ మ్యాచులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) 6 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన బెంగళూరు జట్టులో బ్యాటుతో విరాట్ కోహ్లీ (51), కృనాల్ పాండ్య (73), బంతితో భువనేశ్వర్ కుమార్, హెజిల్ వుడ్ కీలకంగా వ్యవహరించారు. ఈ విజయంతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లి ప్లేఆఫ్స్ కు దగ్గరైంది. దీంతో ఈ విజయం తర్వాత ప్రీతి జింటా - కోహ్లీని కలిసి అభినందనలు తెలిపింది. అయితే ఈ ఇద్దరు నవ్వుతూ మాట్లాడుకున్న సందర్భం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. వీరిద్దరు ఏం మాట్లాడుకున్నారా అని క్రికెట్ అభిమానులు తెగ ఆరా తీశారు.ఈ క్రమంలోనే ప్రీతి జింటా సోషల్ మీడియాలో తామిద్దరి సంభాషణను తెలిపింది. "మేమిద్దరం మా పిల్లల ఫొటోలను ఒకరినొకరికి చూపించుకున్నాం. వాళ్ల గురించి మాట్లాడుకుంటూ ఉండిపోయాం! కాలం ఎంత త్వరగా పరిగెడుతుందో... 18 ఏళ్ల క్రితం నేను విరాట్ కోహ్లీని మొదటిసారి కలిసినప్పుడు, అతడు ఎంతో ఉత్సాహం కలిగిన యువకుడు. ప్రతిభతో పాటు మంచి దూకుడు, ఫైర్ ఉన్న కుర్రాడు. ఇప్పటికీ అదే ఫైర్, అదే ప్యాషన్ అతడిలో ఉంది. ఇప్పుడు అతడు ఒక ఐకాన్ మాత్రమే కాదు.. తన పిల్లల్ని ఎంతో ప్రేమగా, జాగ్రత్తగా చూసుకునే వెరీ స్వీట్ ఫాదర్ కూడా." అంటూ రాసుకొచ్చింది.

# శ్రీజేశ్, అశ్విన్‌కు పద్మ అవార్డులు

టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ పద్మ శ్రీ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి అశ్విన్ భార్య కుటుంబ సభ్యులు హాజరయ్యారు. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం అశ్విన్‌కు పద్మ పురస్కారం ప్రకటించింది. భారత క్రికెట్‌కు అశ్విన్ అందించిన సేవలకుగాను కేంద్రం పద్మ అవార్డుతో సత్కరించింది.కాగా, 2010లో అశ్విన్ అంతర్జాతీయ టీ20 అరంగేట్రం చేశాడు. అదే ఏడాది వన్డేల్లోనూ ఎంట్రీ ఇచ్చిన అశ్విన్న 2011 టెస్టుల్లో అడుగుపెట్టాడు. దాదాపు 14ఏళ్ల కెరీర్‌లో టీమ్‌ఇండియాకు అనేక విజయాలు అందించాడు. ముఖ్యంగా టెస్టుల్లో అశ్విన్ పలు రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. టెస్టుల్లో



537 వికెట్లు పడగొట్టిన అశ్విన్ 3503 పరుగులు చేశాడు. ఇందులో ఆరు సెంచరీలు ఉండడం విశేషం. గతేడాది జరిగిన ఆస్ట్రేలియా టెస్టు సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌కు అశ్విన్ వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో కొనసాగుతున్నాడు. అలాగే భారత అథ్లెట్, టీమ్‌ఇండియా మాజీ హాకీ ప్లేయర్, ఒలింపిక్ మెడలిస్ట్ పీ ఆర్ శ్రీజేశ్‌కు పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. ఇదే వేడుకల్లో శ్రీజేశ్‌కు ద్రౌపదీ ముర్ము పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీజేశ్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. శ్రీజేశ్ ఈ ఈవెంట్ లో సంప్రదాయ దుస్తులు పంచకట్టులో కనిపించారు.

# హిట్ 3 టీజర్ ట్రైలర్ సాంగ్స్ సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుందని వైబ్ ని క్రియేట్ చేశాయి

## ఖచ్చితంగా సినిమా బిగ్ సక్సెస్ అవుతుందని నాకు గట్టి నమ్మకం: ప్రీరిలీజ్ ఈవెంట్ లో దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. HIT: The 3rd Case మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది.




ప్రీరిలీజ్ ఈవెంట్ లో దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నాని చాలా బాగా మాట్లాడి చాలా ఎమోషనల్ చేసేసాడు. థాంక్యూ నాని. ఇండస్ట్రీలో మేమంతా ప్రశాంతిని హిట్ మిషన్ అని పిలుస్తుంటాము. తను 100% సక్సెస్ఫుల్ సినిమాలు తీసిన ప్రొడ్యూసర్. ఐదో సినిమాగా వస్తున్న హిట్ 3 మే 1 నా కంటిన్యూస్ అదే సక్సెస్ ట్రాక్ లోకి వెళ్తుందని నాకు గట్టి నమ్మకం. మొన్న హిట్ త్రీ ఇంటర్వ్యూ చూస్తున్నాను. సినిమాకి సంబంధించి ఏదైనా విషయం బయటికి లీక్ అయినప్పుడు చాలా కోపం వస్తుంది. కానీ శైలేస్ చాలా కూల్ గా సెటిల్ గా మాట్లాడిన విధానం నాకు చాలా ఆకట్టుకుంది. తనపై గౌరవం ఏర్పడింది. చాలామంది ఫ్రాంచైజీలు క్రియేట్ చేస్తారు. కానీ అవి ఎంతకాలం ఉంటాయో తెలియదు. కానీ శైలేష్ హిట్ ఫస్ట్ కేసు అని క్రియేట్ చేసిన వెంటనే తర్వాత సెకండ్ కేస్ థర్డ్ కేస్ అనంతంగా ఉంటాయి కదా ఆటోమేటిక్గా థాట్ వస్తుంది. తనకున్న ఆలోచనలు ఏడే కావచ్చు. కానీ హిట్ ఫ్రాంచేజీ అంతకంటే ఎక్కువగా కొనసాగు తుందని నమ్ముతున్నాను. నాని ఏ సినిమా చేసిన హిట్ అని తెలుస్తుంది. తన్నుంచి ఇంకా ఎక్కువ ఎక్స్పెక్ట్ చేస్తున్నా. నాని నేను ఎక్స్పెక్ట్ చేసిందని కంటే చాలా ముందుకు వెళ్లిపోయాడు. అయితే ఆశ తీరదు. నాని ఇంకా ముందుకు వెళ్లాలని కోరుకుంటు న్నాను. ఈ సినిమా టీజర్ ట్రైలర్ సాంగ్స్ అన్నీ కూడా ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుందని వైబ్ ని క్రియేట్ చేస్తున్నాయి. మే1 ఓన్లీ ఇన్ థియేటర్స్. ఆప్ కీ బార్ అర్జున్ సర్కార్. థాంక్యూ వెరీ మచ్'అన్నారు.

నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మీ అందరి ఎనర్జీ మాకు చాలా జోష్ ని ఇచ్చింది. రాజమౌళి గారితో నాకు ఒక సెంటిమెంట్ ఉండేది. మేము ప్రతి కొత్త సినిమాని ప్రసాద్ ఐమాక్స్ లో చూసేవాళ్ళం. సినిమా రిజల్ట్, సినిమా ఎలా ఉందని ఆయన అడిగే తెలుసుకునేవాడిని, కానీ ఇప్పుడు అటువైపు వెళ్ళటం లేదు. మే1న ఆయనకి ఏ పనులు ఉన్నా సరే.. ఒకవేళ ఆయనకి ట్రావెల్ ఉంటే ఆయన పాస్ పోర్ట్ నేను లాగేసుకుంటా (నవ్వుతూ) మీరు సినిమా చూసి మళ్లీ ఆ ఎనర్జీ ఇవ్వాలని కోరుకుంటు న్నాను. తప్పకుండా ఈ సినిమాని ఆయన ఎంజాయ్ చేస్తారని నమ్మకం నాకుంది. రాజమౌళి గారికి నేను కూడా ఒక ఫ్యామిలీ మెంబర్ అని ఫీల్ అయినట్టుగా చేసిన ఆయన ఫ్యామిలీ అందరికీ థాంక్యు. సినిమా డిక్షనరీ లోకి వెళ్లిపోయిన ఒక పేరు ఎస్ఎస్ రాజమౌళి. సినిమాల్లో ఏదైనా ఒక రిఫరెన్స్ పాయింట్ మాట్లాడుకున్నప్పుడు రాజమౌళి గారి సీన్ లా ఉండాలి అని మాట్లాడుకుంటాం. అలాంటి ఒక సీక్వెన్స్ హిట్ 3 లో వుంది. విశ్వక్సేన్మ శేష్ హిట్ వెర్స్ కి పిల్లర్స్. వాళ్లు బిల్డ్ చేసినది నెక్స్ట లెవెల్ కి తీసుకువెళ్తున్నాం. ఈ ఫంక్షన్ కి వాళ్ళు కూడా రావడం ఒక ఫ్యామిలీ ఫంక్షన్ అన్న ఫీలింగ్ ఇచ్చింది.శైలేష్ స్ట్రెంత్ నాకు తెలుసు. తనలో ఉన్న స్ట్రెంత్ ని తను ఇంకా పూర్తిగా ఎక్స్ప్లోర్ చేశాడని నేను అనుకోవ ట్లేదు. తన స్ట్రెంత్ తాలూక ట్రైలర్ ని మే1న చూడబోతున్నారు. సానుగారు నా ఫేవరెట్ డిఓపి. క్వాలిటీ అవుట్ పుట్ ఇచ్చారు. మా టీమ్ అందరికీ స్పెషల్ థాంక్స్.మిక్కీ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు . శ్రీనిధి మృదుల క్యారెక్టర్ ని అద్భుతంగా చేసింది. ప్రమోషన్స్ ని కూడా తన సొంత సినిమా లాగా చేసింది . మిగతా టీంలో ఇప్పుడే థాంక్స్ చెప్పలేని పేర్లు కొన్ని ఉన్నాయి. రిలీజ్ తర్వాత వాళ్ల గురించి చెప్తాను. సినిమా బాగుండాలి మన అందరి లైఫ్ లో ఒక ఎంటర్టైన్మెంట్ ఉండాలి. మే1న మనం సినిమాని సెలెబ్రేట్ చేసుకోబోతున్నాం. సినిమా మీద ఉన్న ప్రేమని మరొకసారి చూపించబోతున్నాం. సినిమా మీద ఉన్న ప్రేమని ఇంకొక్కసారి గట్టిగా దేశం మొత్తం వినిపించేలాగా చూపిద్దాం. ఒక ఒక కమర్షియల్ మాస్, థ్రిల్లర్ ఫిలిం కలిస్తే ఎలా ఉంటుందో హిట్3 లో చూస్తారు. అది చాలా రేర్ కాంబినేషన్. ఈరోజు పొద్దున్న దర్శనం జరిగింది. ఐదు నిమిషాలు దేవుడు ముందు నిలబడ్డాను. ఈరోజు మధ్యాహ్నం క్యాబ్ లో సినిమా చూశాను. మే ఫస్ట్ కి మీ అందరికీ ఒక అమేజింగ్ ఎక్స్పీరియన్స్.. మీ నాని మీకు ప్రామిస్ చేస్తున్నాడు. నా వెనక రాజమౌళి గారు ఉన్నారు. నా ముందు మీరు ఉన్నారు. మీరంతా చూపిస్తున్న ప్రేమ ఉంది. కడుపులో ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ప్రసాదం ఉంది. కళ్యాణ్ గారు స్టైల్ లో చెప్పాలంటే మనల్ని ఎవడ్రా ఆపేది. బ్లాక్ బస్టర్ కొడుతున్నాం. మా టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్. మే1న వస్తున్న సినిమాలు అన్నీ విజయం సాధించాలి. మనందరం థియేటర్స్ లో కలిసి చాలా ఎంజాయ్ చేయాలి. థాంక్యూ సో మచ్'అన్నారు

హీరో అడివి శేషు మాట్లాడుతూ.. ఫ్యామిలీ ఫంక్షన్ కి వచ్చినట్లుగా ఉంది. నాని బ్రో గూడచారి ట్రైలర్ లాంచ్ చేశారు. అప్పుడే సినిమా చేస్తానని అన్నారు. ఆయన నన్ను ఒక బ్రదర్ లాగా సపోర్ట్ చేశారు. నాని వలనే రెండు ఫ్రాంచైజీలున్న హీరోని అయ్యాను. హిట్ త్రీ లాస్ట్ 30 మినిట్స్ చూసాను. మామూలుగా ఉండదు. క్రేజీగా ఉంది తెలియని సర్ప్రైజ్ లో చాలా ఉన్నాయి. రాజమౌళి గారు నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను బాహుబలి వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. పట్టుదల అనేది రాజమౌళి గారి నుంచే నేర్చుకున్నాను. సినిమా బాగుంటే పబ్లిక్ సపోర్ట్ చేయడానికి రెడీగా ఉన్నారు. హిట్ 3 బూకింగ్స్ చూస్తుంటే అది అర్థమవు తుంది. సినిమాకి అద్భుతమైన ఓపెనింగ్ కాబోతున్నాయి. మే ఫస్ట్ కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నాను'అన్నారు

హీరో విశ్వక్సేన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్తే. హిట్ నాది, శేష్ ది, నాని అన్నది, హిట్ మాది, మన అందరిదీ. ఇదే స్టేజ్ మీద నాని అన్న పలక్ నామ దాస్ ఫంక్షన్ కి వచ్చినప్పుడు నేను హీరోగా హిట్ అనౌన్స్ చేశారు. ఇదే వేదిక మీద హిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి రాజమౌళి గారు చీఫ్ గెస్ట్ గా వచ్చారు. రాజమౌళి గారి సపోర్టుకి థాంక్యూ సో మచ్. హిట్ నుంచి మరెన్నో సినిమాలు వస్తాయి. నాని అన్న యాక్టర్ గా హ్యాట్రిక్ కొట్టారు నిర్మాతగా హ్యాట్రి కొట్టారు. నిర్మాతగా యాక్టర్ గా దీంతో సెకండ్ హ్యాట్రిక్ స్టార్ట్ కాబోతుంది. ప్రశాంతి గారు వన్ ఆఫ్ మై ఫేవరెట్ ప్రొడ్యూసర్. మే 1న ఈ సినిమా చాలా వైలెంట్ గా ఉండబోతుంది. ఇది చాలా న్యూ ఏజ్ ఫిలిం. హిట్టు నా మనసుకి చాలా దగ్గరైన సినిమా నా కెరీర్ గ్రోత్ లో చాలా క్రూషియల్ ఫిల్మ్. హిట్ 3 వెరీ బిగ్ బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్'అన్నారు.

డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా పెహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని కోరుకుం టున్నాను .అలాగే ఈ సినిమా షూటింగ్ సమయంలో డీవోపీ డిపార్ట్మెంట్ వర్క్ చేసిన కృష్ణ అనారోగ్యంతో చనిపోయారు. ఆయనకు సంతాపం తెలిజేస్తున్నాను. నా విజన్ ని నమ్మి ఈ సినిమాలో పార్ట్ అయిన నటీనటు లకు సాంకేతిక నిపుణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర గారు వండర్ఫుల్ వరల్డ్ క్రియేట్ చేశారు. షాను గారు ఫెంటాస్టిక్ విజువల్స్ ఇచ్చారు. మిక్కి జే మేయర్ బ్రిలియంట్ బిజిఎం, మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో పార్ట్ అయినా శ్రీనిధి శెట్టి థాంక్యూ. నాని గారు అంటే నాకు చాలా ఇష్టం. సినిమా మీద ఆయనకున్న పాషన్ అద్భుతం. ఈ సినిమా షూటింగ్ లో ఫైర్ నాని గారి హెయిర్ కి అంటుకుంది. వెంటనే యూనిట్ వెళ్లి ఆపింది. ఇంకా షూటింగ్ ఉండదనుకున్నాను. ఆయన నెక్స్ట షాట్ కి రెడీ అయిపోయారు. అదే రోజు షూటింగ్లో ఆయన తలకి గాయం అయింది. బ్లడ్ క్లాట్ అయిన తర్వాత మిగిలిన సీన్స్ అన్ని ఫినిష్ చేసి హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుని మళ్ళీ షూటింగ్ కి వచ్చేసారు. సినిమా మీద ఆయనకున్న మ్యాడ్ పేషన్ వండర్ ఫుల్. నాని గారు పక్కన ఉంటే చాలా ఇన్స్పైరింగ్ గా ఉంటుంది. నన్ను ఇంత బలంగా నమ్మిన నాని గారికి థాంక్యూ. మే ఒకటి నా సినిమా రిలీజ్ అవుతుంది. ఇది చాలా హానెస్ట్ ఫిలిం. వైలెంట్ గా ఉంటుంది. సినిమాని థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి'అన్నారు.

హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. తెలుగులో ఇది నా ఫస్ట్ సినిమా. చాలా ఎక్సైటెడ్ గా ఉన్నాను. నాని గారికి థాంక్యూ. డైరెక్టర్ శైలేష్ చాలా సపోర్ట్ చేశారు. తెలుగులో డబ్బింగ్ చెప్పడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ గారు ప్రతి విషయంలో చాలా కేర్ తీసుకున్నారు. నేను కాలేజ్ డేస్ లో నాని గారు సినిమాలన్నీ చూశాను.
ఆయనతో వర్క్ చేయాలని ఉండేది. ఈ సినిమా ద్వారా అవకాశం రావడం చాలా ఆనందంగా వుంది.
నాని గారు ప్రతిరోజు తనని రీఇన్వెంట్ చేసుకుంటారు. ఆయనతో కలిసి నటించడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. ఈ సినిమాల్లో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజమౌళి గారిని కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. కేజీఎఫ్ ఆడియో ఫంక్షన్ కి రాజమౌళి గారు చీఫ్ గెస్ట్ గా వచ్చారు. మళ్లీ ఇప్పుడు హిట్ 3 రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కూడా కేజిఎఫ్ లా అద్భుతమైన విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది. అందరూ థియేటర్స్ కి వచ్చి ఎంజాయ్ చేయండి'అన్నారు.

స్టంట్ మాస్టర్ సతీష్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నాకు ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ శైలేష్ గారికి థాంక్యూ. నాని గారితో ఇది నా మూడో సినిమా. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. చాలా డెడికేటెడ్ గా వర్క్ చేశారు ఈ సినిమాని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు'అన్నారు

డైరెక్టర్ రామ్ జగదీష్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఒక గెస్ట్ గా కాదు హిట్ ఫ్రాంచైజ్ ఫ్యాన్ గా ఇక్కడికి వచ్చాను. హిట్ 3 నెక్స్ట లెవెల్ లో ఉండబోతుంది. అది అనౌన్స్మెంట్ నుంచి ఈరోజు వరకు తెలుస్తూనే ఉంది. నాని గారి గురించి ఎంత చెప్పినా తక్కువే. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. వాల్ పోస్టర్ మనందరిదీ. లెట్స్ మేక్ వాల్ పోస్టర్ ప్రౌడ్'అన్నారు.

ప్రొడక్షన్ డిజైనర్ నాగేంద్ర మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నాని గారితో సినిమా చేయలేకపోయానని వెలితి ఉండేది. ఈ సినిమా కాల్ వచ్చినప్పుడు చాలా ఆనందంగా అనిపించింది. ఈ కథ చెప్పినప్పుడే ప్రొడక్షన్ డిజైన్ కి ఎంత స్కోప్ ఉందో అర్థమైంది. చాలా పెద్ద స్పాన్ ఉన్న సినిమా ఇది. చాలా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేశాము. ఇంత పెద్ద స్పాన్ ఉన్న సినిమాని ఇంత ఫాస్ట్ గా చేయడానికి కారణం ప్రొడ్యూసర్స్ నాని గారి పేషన్. ఇలాంటి సినిమా తీయడం చాలా కష్టం. సినిమా కోసం అందరూ చాలా హార్డ్ వర్క్ చేశారు .డిఓపి షాను గారు వర్క్ అద్భుతమైనటు వంటి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఈ సినిమాని అందరూ థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటు న్నాను'అన్నారు

యాక్టర్ శ్రీనాథ్ మాగంటి మాట్లాడుతూ.... ఈ ఫిల్మ్ యునివర్స్ కి నేను చాలా పాత ప్లేయర్ని. డైరెక్టర్ గారికి థాంక్యూ. నిర్మాత ప్రశాంతి గారికి థాంక్యూ నాని అన్నని స్క్రీన్ మీద చూడడానికి చాలా ఎక్సైటెడ్ గా ఎదురు చూస్తున్నాను. తప్పకుండా సినిమా డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది'అన్నారు

యాక్టర్ అమిత్ శర్మ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాలో నేను చేసిన రోల్ గురించి ఇప్పుడే చెప్పలేను. అందరూ సినిమా చూడండి. చాలా హార్డ్ వర్క్ చేసి ఈ సినిమా చేసాం. మంచి థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. తప్పకుండా సినిమాని థియేటర్స్ లో చూసి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు.

## సినీ ఇండస్ట్రీలో ఎవరో తెలియని టీమ్ టాలీవుడ్‌లో రూపొందిన అతి పెద్ద మ్యూజికల్ మ్యూజికల్ డ్రామా 'నిలవే' టీజర్ విడుదల

సినీ ఇండస్ట్రీలో ఎవరి పరిచయం లేదు.. వారెవరో ఎవరికీ తెలియదు. అయితే సినిమా అంటే చెప్పలేనంత ప్రేమ, అభిరుచి, ఉత్సాహం అదే వారిని ముందడుగు వేసేలా చేసింది. తెలుగు సినిమాలో అతి పెద్ద మ్యూజికల్ డ్రామా రూపొందించేలా చేసింది. ఆ చిత్రమే 'నిలవే'. సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ జంటగా నటించిన ఈ చిత్రానికి సౌమిత్ రావు మరియు సాయి వెన్నం దర్శకత్వం వహించారు. POV ఆర్ట్స్ వ్యూ ప్రొడక్షన్స్ బ్యానర్పై తాహెర్ సినీ టెక్‌తో సౌజన్యంతో సాయి వెన్నం, గిరిధర్ రావు పోలాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



సోమవారం ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇందులో అర్జున్ (సౌమిత్ రావు) అనే వ్యక్తి, తన ఒంటరి జీవితాన్ని కష్టంగా గడుపుతూ ప్రేమ కోసం తాపత్రయ పడుతూ ఉంటాడు. అలాంటి అతని జీవితంలోకి.. శ్రేయాసి సేన్.. ప్రవేశించి అతని జీవితంలో కొత్త కాంతిని తీసుకొస్తుంది. ఇక టీజర్ మొత్తం.. ఆ అమ్మాయి కోసం అతను ఎంత దూరమైనా వెళ్తారు అనేదాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు

"నిలవే" టీజర్ నిడివి కేవలం 155 సెకండ్లు మాత్రమే.. అయినప్ప టికీ.. ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకుంది అనడంలో సందేహం లేదు. అద్భుతమైన విజువల్స్.. మనసును తాకే సంగీతంతో, ప్రతి ఫ్రేమ్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా.. ఈ చిత్రంపై అంచనాలను కూడా పెంచేసింది.

సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ కెమిస్ట్రీ ఈ సినిమాకి హైలైట్ గా నిలబడింది అని టీషర్ట్ చూస్తేనే అర్థమవుతుంది. వీరితో పాటు హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, రూపేష్ మారాపు, జీవన్ కుమార్, గురురాజ్, సిద్ధార్థ్ గొల్లపూడి, అనాల సుశ్మిత మరియు ఇతరులు సహాయక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకి కళ్లాన్ నాయక్ అందించిన సంగీతం మరింత హైలైట్ గా నిలవనుంది. వెంకట్ కొణకండ్ల, సంజనా కృష్ణ ఈ చిత్రానికి సహ నిర్మాతలు.

## ప్రపంచ వ్యాప్తంగా 'కన్నప్ప' మూవ్‌మెంట్.. అమెరికా నుంచి భారీ ప్రమోషన్స్ మొదలుపెట్టబోతున్న విష్ణు మంచు..

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు, టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రం నుంచి రిలీజయిన పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి.

కన్నప్ప చిత్రాన్ని జూన్ 27న విడుదల చేయబోతున్నట్టు ఇటీవల ప్రకటించారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్, మధుబాల.. వంటి భారీ తారాగణం కీలక పాత్రల్లో నటించారు.

జూన్ 27 న కన్నప్ప సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో విష్ణు మంచు కన్నప్ప మూవ్‌మెంట్ ని మే 8 నుంచి అమెరికాలో మొదలుపెట్టనున్నారు. గ్రాండ్ గా ఈ సినిమా గ్లోబల్ ప్రమోషన్స్ ని చేయనున్నారు. ఎంతగానో ఎదురుచూస్తున్న భారీ చిత్రం కన్నప్ప రిలీజ్ కి ముందే ప్రపంచవ్యాప్తంగా సరికొత్త చరిత్ర సృష్టించనుంది.

అమెరికాలోని న్యూ జెర్సీలో కన్నప్ప రోడ్ షోతో మొదలుపెట్టి ఆ తర్వాత డల్లాస్, లాస్ ఏంజిల్స్ లో భారీ ఈవెంట్స్ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో సినిమాలోని ఎక్స్‌క్లూజివ్ ఫుటేజ్, మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ వర్కింగ్ విజువల్స్ కొంతమంది సెలెక్టెడ్ ఆడియన్స్ కి చూపించను న్నారు. కన్నప్ప సినిమాని ఇండియాతో పాటు అమెరికాలో కూడా భారీగా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు విష్ణు మంచు.



ఇప్పటికే కన్నప్ప సినిమా విజువల్స్, సినిమాలోని భక్తి భావాన్ని ప్రేక్షకులు గొప్పగా ఊహించుకుంటున్నారు. ఈ కన్నప్ప మూవ్‌మెంట్ తో విష్ణు మంచు కేవలం సినిమా ప్రమోషన్స్ మాత్రమే చేయడం కాకుండా గ్లోబల్ ఆడియన్స్ కి గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు. కన్నప్ప ప్రయాణం మే 8 నుంచి ప్రారంభం కానుంది. ఒక కొత్త భక్తి భావం, కథ, సినిమాటిక్ అనుభవాన్ని ప్రేక్షకులకు చూపించనుంది.

## స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి చేతుల మీదుగా అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య' ట్రైలర్ రిలీజ్

కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మౌనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటో గ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. హేమంత్ కుమార్ సిఆర్ అసోసియేట్ ప్రొడ్యూసర్ గా ఉన్నారు. మే 1వ తేదీ నుంచి 'ముత్తయ్య' సినిమా ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కు వస్తోంది.

ఈ రోజు స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ చేతుల మీదుగా 'ముత్తయ్య' సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ముత్తయ్య మూవీ ట్రైలర్ తన మనసును కదిలించిందని ఈ సందర్భంగా రాజమౌళి అభినందిం



చారు. మూవీ టీమ్ కు ఆయన తన బెస్ట్ విశెస్ అందించారు.

"ముత్తయ్య" ట్రైలర్ ఎలా ఉందో చూస్తే – నటుడు కావాలనేది 60 ఏళ్ల ముత్తయ్య కల. తమ ఊరైన చెన్నూరుకు ఏ సినిమా షూటింగ్ వాళ్లు వచ్చినా తనకో క్యారెక్టర్ ఇమ్మని అడుగుతుంటాడు. సోషల్ మీడియా రీల్స్, షార్ట్స్ చేస్తాడు. నాటకాల్లో బాగా డైలాగ్స్ చెప్పే ముత్తయ్యకు మంచి నటన ప్రతిభ ఉంటుంది. కానీ సినిమా నటుడు కావాలంటే అంత సులువు కాదు. అతని కల నెరవేర్చుకునేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరిం చవు. స్నేహితులు, కుటుంబ సభ్యుల నుంచి ప్రోత్సాహం అందదు. ఇలాంటి పరిస్థితులన్నీ తట్టుకుని ముత్తయ్య నటుడు కాగలిగాడా, ఏదో ఒక రోజు ఊరి ప్రజలకు తను నటించిన సినిమా పెద్ద తెరపై చూపించాలనే కలను ఎలా నెరవేర్చుకున్నాడు అనేది ట్రైలర్ లో హార్ట్ టచింగ్ గా చూపించారు. కలను వెంటనే నెరవేర్చుకోవాలి, లేదంటే అప్పుడే చంపేసుకోవాలి, కానీ వెంటపె ట్టుకుని తిరగకూడదు అంటూ ముత్తయ్య చెప్పే డైలాగ్ అతని క్యారెక్టర్ పడే మానసిక సంఘర్షణను చూపిస్తుంది.

## చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నంది, కెకె రాధామోహన్, శ్రీ సత్యసాయి ఆర్ట్స్ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ #Sharwa38- క్రూషియల్ రోల్ లో డింపుల్ హయాతి

చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ #Sharwa38ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది



దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కొలాబరేషన్ శర్వా, దర్శకుడు సంపత్ నంది ఇద్దరికీ ఒక ముఖ్యమైన మైల్ స్టోన్ ని చూస్తోంది. ఈ గ్రిప్పింగ్, హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతుంది. ప్రీ-ప్రొడక్షన్ విషయంలో కూడా టీం చాలా జాగ్రత్తలు తీసుకుంది. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ ని హీరోయిన్ గా అనౌన్స్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు క్రూషియాల్ పాత్ర కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేశారు, ఇది ప్రాజెక్ట్ కు మరింత స్టార్ పవర్ ని యాడ్ చేసింది. కథలో ఇంపాక్ట్ ఫుల్ క్రూషియాల్ ని డింపుల్ పోషించనుంది. ఈ పవర్ ఫుల్ పాత్రకు ప్రాణం పోసేందుకు డింపుల్ పర్ఫెక్ట్ చాయిస్.అనుపమ, డింపుల్ ఇద్దరూ ఇంపాక్ట్ ఫుల్ రోల్స్ పోషిస్తున్నారు. అనుపమ పోస్టర్ ఒక బోల్డ్ ట్రాన్స్ ఫర్మేషన్ చుసిస్తోంది. డింపుల్ పాత్ర కూడా ఇంటెన్స్ ఎనర్జీ వుంది. ఆమె ముఖం కనిపించకపోయినా, మెడ, ముక్కు, చెవులు, చేతులు, వేళ్లపై బంగారు ఆభరణాలతో వుండటం ఆసక్తికరంగా వుంది. 1960లో ఉత్తర తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో సెట్ చేయబడిన #Sharwa38 ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించబోతోంది. ఈ చిత్రం హై-స్టేక్స్ పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది.
#Sharwa38 కి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తుండగా సినిమాటోగ్రాఫర్, మ్యూజిక్ డైరెక్టర్, ఎడిటర్‌ను త్వరలోనే అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756



# భార్యభర్తల మధ్య ఏజ్ గ్యాప్ ఎంత ఉండాలి?

- పెళ్లి ఎప్పుడు చేసుకోవాలి?
- భార్య కన్నా భర్త ఎక్కువ వయసై ఉండాలా?
- దీనిపై సైన్స్, సమాజం ఏమంటుందో తెలుసా?

ప్రేమకు ఎలాంటి అవదులు లేవని, వయసు కూడా అడ్డు కాదని అంటుంటారు చాలా మంది. కానీ అదే పెళ్లి విషయానికి వస్తే మాత్రం వయసు కీలక పాత్ర పోషిస్తుంది. భార్యభర్తల మధ్య ఏజ గ్యాప్ ఉండాలని చెబుతుంటారు. ముఖ్యంగా భార్య కంటే భర్త ఎక్కువ వయసు ఉండాలని నమ్ముతుంటారు. మరి నిజంగానే దంపతుల మధ్య వయసు తేడా తప్పకుండా ఉండాలా? పెళ్లి ఎప్పుడు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**సమాజం ఏమంటుంది?**

మన దేశంలో భార్యభర్తల మధ్య వయసు తేడా కనీసం 3-5 ఏళ్లు తప్పకుండా ఉండాలని భావిస్తుంటారు. ముఖ్యంగా కుటుంబం కుదుర్చిన పెళ్లిల్లో వయసును కచ్చితంగా చూస్తుంటారు. కానీ, చాలా ప్రేమ పెళ్లిల్లో మాత్రం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోరు. భర్త కంటే భార్య పెద్దగా ఉన్నా.. చాలా మంది వైవాహిక జీవితాన్ని గడిపేస్తున్నారు. ఉదాహరణకు బాలీవుడ్ నటులు షాహిద్ కపూర్, మోడల్ మిరా రాజ్‌పుత్ మధ్య సుమారు 15ఏళ్ల తేడా ఉంటుంది. మరో నటి ప్రియాంక చోప్రా, అమెరికన్ సింగర్ నికో జోన్స్ వయసు కూడా సుమారు 10 ఏళ్లు తేడా ఉంటుందని తెలిపారు. వీరందరూ సంప్రదాయ నిబంధనలను పాటించకపోయినా వివాహ జీవితాన్ని ఆనందంగా గడిపేస్తున్నారు.

**భార్యభర్తలు మరి సైన్స్ ఏం చెబుతోంది?**

మన సమాజంలో పెళ్లి విషయంలో అనేక నిబంధనలు పాటిస్తుంటారు. కానీ ఈ విషయంలో సైన్స్ మాత్రం ఇద్దరికీ మెచ్యూరిటీ వచ్చాకే పెళ్లి చేయాలని సూచిస్తోంది. బాలుర కంటే బాలికలు త్వరగా మెచ్యూరిటీ అవుతారని సైన్స్ చెబుతోంది. బాలికల్లో 7-13 ఏళ్ల మధ్య హార్మోన్ మార్పులు జరగగా, బాలల్లో 9-15ఏళ్ల మధ్య జరుగుతుందని అంటోంది. ఫలితంగా పురుషుల కంటే మహిళలు త్వరగా మానసికంగా వృద్ధి చెందుతారని వెల్లడిస్తోంది.

భార్యభర్తలు

**పెళ్లి చేసుకోవడానికి సరైన వయసు ఎంత?**

మన దేశంలో వివాహ లీగల్ ఏజ్ అమ్మాయిలకు 18 కాగా, అబ్బాయిలకు 21గా ఉంది. ఫలితంగా భార్యాభర్తల మధ్య కనీసం 3 ఏళ్ల వయసు తేడా కనిపిస్తుంది. ఈ వయసు దేశాల వారీగా మారుతూ ఉంటుంది. కానీ, సైన్స్ ఎక్కువగా శారీరక పరిపక్వత పైనే ఆధారపడుతుందని.. మానసికంగా కూడా మెచ్యూరిటీ సాధించాలని నిపుణులు అంటున్నారు. ఇద్దరిలోనూ శారీరక, మానసిక, భావోద్వేగ పరిపక్వత రావాలని.. అప్పుడే పెళ్లి చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



**భార్యభర్తలు**

అయితే, వివాహ జీవితంలో విజయం సాధించాలంటే కేవలం వయసు మాత్రమే ముఖ్యం కాదని చెబుతున్నారు. ఇద్దరి మధ్య ప్రేమ, గౌరవం, అర్థం చేసుకునే తత్వం ఉండాలని సలహా ఇస్తున్నారు. దంపతుల మధ్య మూడేళ్లు లేదా 15 సంవత్సరాల తేడా ఉన్నా సరే.. ఇద్దరి మధ్య ఉన్న సంబంధమే కీలకమని అంటున్నారు. వీరిద్దరి వ్యవహార శైలి వల్ల వివాహ జీవితం ఆధారపడి ఉంటుందని వివరిస్తున్నారు.

# పిల్లో టాక్ గురించి మీకు తెలుసా?

భార్యాభర్తల మధ్య ఎంత పారదర్శకత ఉంటే వారి అనుబంధం అంత దృఢమవుతుందని నిపుణులు అంటుంటారు. వారిద్దరి మధ్య జరిగే సంభాషణకూ ఇది వర్తిస్తుందని చెబుతున్నారు. అయితే సాధారణ సమయాల్లో ఇద్దరూ ఎన్ని విషయాల గురించి మాట్లాడుకున్నా, మనసు విప్పి మాట్లాడుకునేది మాత్రం పడకగదిలోనే ఎక్కువంటున్నారు! ఇలా ఏకాంత సమయంలో ప్రేమగా ఒకరినొకరు హత్తుకొని ఒకరి కళ్లలోకి మరొకరు చూస్తూ రొమాంటిక్‌గా మాట్లాడుకోవడాన్నే పిల్లో టాక్ అని పిలుస్తారు. దీనివల్ల దాంపత్య బంధంలో అనేక ప్రయోజనాలు చేకూరతాయని రిలేషన్‌షిప్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

రోజంతా ఎన్ని పనులతో బిజీగా ఉన్నా, ఎంత ఒత్తిడిని ఎదుర్కొన్నా.. రాత్రి పడకగదిలో దంపతుల మధ్య ఉండే అన్యోన్యత ఇలాంటి ప్రతికూలతలన్నింటినీ దూరం చేస్తుందని నిపుణులు అంటున్నారు. ఇక ఈ సమయంలో ప్రేమగా, ఆప్యాయంగా ఇద్దరూ మాట్లాడుకునే మాటలు ఒకరిపై ఒకరికి నమ్మకాన్ని పెంచుతాయని తెలిపారు. పిల్లో టాక్‌గా పిలిచే ఈ రొమాంటిక్ సంభాషణ వల్ల భార్యభర్తలు తమ అనుబంధాన్ని నిత్యనూతనం చేసుకోవచ్చని చెబుతున్నారు.

పిల్లో టాక్

**వారి మనసును చదివేయచ్చు!**

పెళ్లై ఏళ్లు గడుస్తున్నా దంపతులిద్దరూ ఒకరి గురించి మరొకరు ఎన్ని విషయాలు తెలుసుకున్నా.. ఇంకా తెలుసుకోవాల్సిన అంశాలు చాలానే ఉంటాయి. అది వారి అభిరుచులు, ఇష్టాయిష్టాలు, ఫ్యాంటసీలు ఇలా ఏదైనా సరే.. సాధారణ సమయాల్లో వీటన్నింటి గురించి చర్చించేంత సమయం ఉండకపోవచ్చు! కానీ రాత్రుళ్లు పడకగదిలో భార్యాభర్తల మధ్య ఉండే ఆప్యాయత ఇలా వీటన్నింటి గురించి నిర్మొహమాటంగా బయటపెట్టే చనువును అందిస్తుందని నిపుణులు అంటున్నారు. ఇందుకు దగ్గరితనం వల్ల ఒకరిపై ఒకరికి ఏర్పడే నమ్మకమే కారణమని అంటున్నారు. ఇలా పడకగదిలో మనసు విప్పి మాట్లాడుకోవడం వల్ల భాగస్వామి మనసును చదివేయచ్చని వివరిస్తున్నారు. ఇలా వారి మనసులోని మాటను, కోరికను తెలుసుకొని వదిలేయకుండా.. దాన్ని నెరవేర్చేందుకు ప్రయత్నిస్తే ఇద్దరూ మరింత దగ్గరవ్వచ్చని సూచిస్తున్నారు.

పిల్లో టాక్

**ఆ కోరికలూ పెరుగుతాయట!**

దంపతులకు రోజంతా ఆఫీస్, ఇంటి పనులతో క్షణం తీరిక ఉండదు. మరోవైపు పిల్లలు, ఇతర కుటుంబ బాధ్యతల్లో పడిపోయి నిర్లక్ష్యం చేస్తుంటాం. కాస్తంత సమయం దొరకడమే గగనమనుకునే ఇలాంటి బిజీ షెడ్యూల్ వల్ల తలెత్తే ఒత్తిడి, ఆందోళనలు చాలామంది దంపతులకి అనుభవం ఉంటుంది. ఇక వీటి వల్ల చాలామంది భార్యాభర్తలు లైంగిక జీవితానికి దూరమవుతున్నారని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అయితే ఇలాంటి సమస్యలు పిల్లో టాక్ వల్ల దూరం అవుతాయని అంటున్నారు. ఇలా రాత్రుళ్లు పడకగదిలో భార్యాభర్తలిద్దరూ ఏకాంత సమయం గడపడం వల్ల ఇద్దరి శరీరాల్లో ఆక్సిటోసిన్ అనే లవ్ హార్మోన్ విడుదల అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా మానసిక సమస్యలు దూరమై ప్రశాంతత దరిచేరుతుందని అంటున్నారు. ఇది ఇద్దరిలో రొమాంటిక్ ఆలోచనల్ని ప్రేరేపిస్తుందని, తద్వారా శృంగార కోరికల్ని పెంచుకొని లైంగిక జీవితాన్ని సంతృప్తిగా ఆస్వాదించచ్చని వెల్లడిస్తున్నారు. అందుకే జంటలు రోజంతా ఎంత బిజీగా ఉన్నా, రాత్రుళ్లు మాత్రం కాసేపు మనసు విప్పి ఏకాంతంగా మాట్లాడుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

**ఏం చెప్పినా 'ఊ' అనాల్సిందే!**

దంపతులు ఎంత స్నేహంగా, సన్నిహితంగా ఉంటే వారి అనుబంధం అంత అన్యోన్యంగా ముందుకు సాగుతుందని నిపుణులు చెబుతుంటారు. అయితే ఈ అవకాశం అందరికీ ఉండకపోవచ్చని తెలిపారు. కొన్ని జంటల్లో కొంతమంది భాగస్వాములు తమ భర్త/భార్యతో అన్ని విషయాల్ని స్వేచ్ఛగా చర్చించలేకపోవచ్చని.. పైగా తమ కోరికలు, భవిష్యత్తు లక్ష్యాల గురించి పంచుకోవడానికీ ఆసక్తి చూపించరు. వారు ఒప్పుకుంటారో, లేదో, ఆ పని చేస్తారో, లేదోనన్న సందిగ్ధమే ఇందుకు కారణం అంటున్నారు! ఇలా అనుబంధంలో కాస్త ఎడం ఉన్న భార్యాభర్తలు పడకగదిలో ఏకాంతంగా సమయం గడపడం, మనసు విప్పి మాట్లాడుకోవడం వల్ల వారి మధ్య దూరం తగ్గి.. ఒకరినొకరు అర్థం చేసుకోవడం మొదలుపెడతారని నిపుణులు వివరిస్తున్నారు. ఫలితంగా అవతలి వ్యక్తి మనసులో ఉన్న కోరికేంటో తెలుసుకోవడానికి, దాన్ని నెరవేర్చడానికి ఆసక్తి చూపుతారని పేర్కొన్నారు. కాబట్టి ఇలా ప్రతి విషయానికీ నో అనే భాగస్వామితోనూ పిల్లో టాక్ వల్ల సరే అనిపించవచ్చని అంటున్నారు.

పిల్లో టాక్

**వాటికి ఇది సమయం కాదు!**

చాలామంది దంపతులు రోజంతా తీరిక లేకపోయినా.. రాత్రి పడుకునే ముందు మాత్రం కాసేపు కలిసి గడిపేలా ప్లాన్ చేసుకుంటారు. అయితే, కొంతమంది మాత్రం దొరక్క దొరక్క దొరికిన ఈ సమయాన్ని దుర్వినియోగం చేస్తుంటారు. ఆఫీస్ గొడవలు, పిల్లలకు సంబంధించిన సమస్యలు, ఎప్పుడో జరిగిన విషయాలు వంటి విషయాలను చర్చించుకుంటారు. నిజానికి దీనివల్ల ప్రశాంతంగా, అన్యోన్యంగా గడపాల్సిన సమయం కాస్తా వృథా అయిపోతుందని చెబుతున్నారు. ఇలాంటి విషయాల గురించి కలిసి ఇంటి పనులు చేసుకునేటప్పుడో, వ్యాయామం చేస్తున్నప్పుడో కూడా మాట్లాడుకోవచ్చని సూచిస్తున్నారు. కాబట్టి వీటికి బదులు తమ పెళ్లినాటి జ్ఞాపకాలు, హనీమూన్ మధురానుభూతులు, ఇచ్చిపుచ్చుకున్న కానుకలు, ఇద్దరి మధ్య జరిగిన మరిచిపోలేని సరదా సంఘటనలు వంటివన్నీ గుర్తుకు తెచ్చుకుంటే ఇద్దరి మధ్యా అనుబంధం మరింత దృఢమవుతుందని సలహా ఇస్తున్నారు.

# ఇలా పడుకుంటే భార్యాభర్తలు హాయిగా నిద్రపోతారట!



**మనలో కొందరికి ఇలా పడుకోగానే అలా నిద్ర పట్టేస్తుంది. మరికొందరికెమో ఎంతసేపైనా సరే నిద్రపట్టక సతమతం అవుతుంటారు. కంటినిండా కునుకు ఉంటేనే మనిషి రోజంతా హుషారుగా ఉండొచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. అయితే, చాలా మంది ఆధునిక జీవనశైలితో నిద్రకు దూరం అవుతున్నారు. ఈ క్రమంలో అమెరికాలో కొన్ని జంటలు హాయిగా నిద్రపోవడం కోసం స్లీప్ డివోర్స్ అనే కొత్త పద్ధతిని పాటిస్తున్నారు. తాజాగా హిల్టన్ 2025 ట్రెండ్స్ రిపోర్ట్ ప్రకారం.. స్లీప్ డివోర్స్ తీసుకునే జంటల సంఖ్య పెరిగిపోతుందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే స్లీప్ డివోర్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**

స్లీప్ డివోర్స్ అంటే ఏంటి?

స్లీప్ డివోర్స్ అంటే మంచి నిద్ర కోసం దంపతులిద్దరు వేర్వేరుగా నిద్రించడమని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతిలో జీవిత భాగస్వామి లేదా పిల్లల వల్ల నిద్రా భంగం వాటిల్లకుండా అనేక జంటలు మరో గదిలో విడిగా నిద్రపోతుంటారు. ఇలా చేయడం వల్ల రాత్రులు ప్రశాంతంగా నిద్రించడానికి, ఒకరికొకరు భంగం కలిగించకుండా ఉండటానికి ఉపయోగపడుతుందని వెల్లడిస్తున్నారు. ఇంకా దీని వల్ల శారీరక, మానసిక ప్రయోజనాలు ఉన్నాయని 2016లో చేపట్టిన జర్మన్ అధ్యయనంలో తేలింది.

**స్లీప్ డివోర్స్**

2023లో అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ సంస్థ 2,005 మందిపై ఆన్‌లైన్ సర్వేను చేపట్టింది. ఇందులో ప్రతి ముగ్గురు అమెరికన్ జంటల్లో ఒక జంట ఈ పద్ధతిని అనుసరిస్తున్నట్లు వెల్లడైంది. ఈ స్లీప్ డివోర్స్ పాటిస్తున్న వారిలో 43 శాతం మంది మిలినియల్ జంటలేనని తెలిపారు. ఇంకా వీరిలో 33 శాతం మంది ఎక్స్ జనరేషన్ వారు కాగా, 28 శాతం మంది జెడ్ జనరేషన్, 22 శాతం మంది పిల్లలు కలిగిన జంటలే ఉన్నాయని వివరిస్తున్నారు. ఇందులో మూడింట ఒకవంతు మంది తమ జీవితభాస్వామి నిద్రపోయాకే వేరేచోటకు వెళ్లి నిద్రిస్తున్నట్లు చెబుతున్నారు. .


**స్లీప్ డివోర్స్**

నిద్రా భంగానికి ముఖ్యంగా జీవిత భాగస్వామి గురక, మధ్య రాత్రిలో పిల్లలు నిద్ర లేవడం, అలారం సౌండ్ వంటివి ప్రధాన కారణాలని చెబుతున్నారు. ఫలితంగా వారిలో నిరాశ, నిస్పృహలు ఆవరించి భాగస్వామిపై అరవడం, కోప్పడటం చేస్తుంటారు. వీటితో పాటు ఇద్దరికీ వేర్వేరు పనివేళలు ఉంటే మరింత ఇబ్బందిగా మారి సమస్యలు వస్తాయని తెలిపారు.

**స్లీప్ డివోర్స్**

భార్యాభర్తలిద్దరి మధ్య గొడవలు, అపార్థాలు రావడానికి నిద్ర కూడా ఒక కారణమని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. మంచి నిద్ర ఉంటేనే దంపతుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు పెరుగుతాయనీ, విడాకులు తీసుకునే జంటల సంఖ్యా తగ్గుతుందని ది ఒహాయో స్టేట్ యూనివర్సిటీ ఒక అధ్యయనంలో వెల్లడైంది. దీంతో స్లీప్ డివోర్స్ పద్ధతిని పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.





## నడుము నొప్పి ఉంటే

# కిడ్నీలో రాళ్లు ఉన్నట్లేనా?

*లక్షణాలేంటో మీకు తెలుసా? *మూత్రపిండాల్లో రాళ్లు ఎందుకు ఏర్పడతాయి? *కిడ్నీలో రాళ్లు ఉంటే ఎలాంటి లక్షణాలుంటాయి?


**ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీలో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, ప్రారంభ దశలోనే దీనిని గుర్తించడం ద్వారా సులభంగా సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కానీ, చాలా మందికి అసలు కిడ్నీలో రాళ్లు ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలియక సమయాన్ని వృథా చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే అసలు కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి? దీని లక్షణాలు ఏంటి? అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.**

**కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి:** మూత్ర పిండాల్లో రాళ్లు కాల్షియం అక్సినేట్, కాల్షియం ఫాస్ఫేట్ రెండు రకాలుగా ఉంటాయి. మూత్రంలో ఘన పదార్థాలైన సోడియం, పొటాషియం, యూరిక్ యాసిడ్, కాల్షియంతో పాటు రకరకాల పదార్థాలు ఉంటాయి. ఈ ఘన పదార్థాలు మూత్రంలో కరగకుండా ఉంటే అవి చిన్న చిన్న గుళికలుగా మారుతాయని నిపుణులు తెలిపారు. ఇలా మూత్రంలోని కొన్ని రసాయనాలు బయటకు వెళ్లకుండా లోపలే పేరుకుపోవటం వల్ల తలెత్తే స్ఫటికాలు కిడ్నీలో రాళ్లకు దారితీస్తాయని వివరిస్తున్నారు.

**కిడ్నీలో రాళ్లు ఉంటే కనిపించే లక్షణాలు ఇవే:**

నడుమునొప్పి, కడుపునొప్పి: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడే వారిలో ఎక్కువగా నడుమునొప్పి, కడుపునొప్పి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూత్రనాళంలో రాయి అటుఇటు కదిలినప్పుడు నొప్పి వస్తుందని తెలిపారు. ఇంకా రాయి మూత్రనాళంలో అడ్డుపడి కిడ్నీపై ఒత్తిడి పెంచుతుందని.. ఫలితంగా కిడ్నీ నొప్పి అకస్మాత్తుగా వస్తుందని వివరిస్తున్నారు. కిడ్నీలో పెద్ద రాళ్లు ఉంటే నొప్పి ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

**కడుపు నొప్పి**



మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట: కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్ర విసర్జన సమయంలో విపరీతమైన నొప్పి లేదా మంటగా ఉంటుందని తెలిపారు. రాయి మూత్రాశయం, బ్లాడర్ మధ్యలో ఉన్నప్పుడు ఈ నొప్పి వస్తుందని అంటున్నారు. ఒకవేళ కిడ్నీలో రాళ్ల సమస్యను గుర్తించకపోతే అని యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్‌కు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీకు ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు.

**మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట**

తరచుగా బాత్రూమ్‌కు వెళ్లడం: కిడ్నీలో రాళ్లు ఉన్న వారు తరచూగా మూత్ర విసర్జన చేస్తారని నిపుణులు చెబుతున్నారు. సాధారణ వ్యక్తులతో పోలిస్తే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారని.. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఈ లక్షణం కనిపిస్తుందని వివరిస్తున్నారు.

**మూత్రంలో రక్తం:** ఇంకా కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారిలో మూత్రంలో రక్తం కనిపిస్తుందని నిపుణులు అంటున్నారు. రక్తం ఎరుపు, గులాబీ లేదా గోధుమ రంగులో ఉంటుందని.. ఒక్కోసారి రక్తంలో కణాలు, మైక్రోస్కోప్ లేకుండా చూడలేనంత చిన్నవిగా ఉంటాయని తెలిపారు. దీన్ని మైక్రోస్కోపిక్ హెమటూరియా అంటారని చెబుతున్నారు.


**మూత్రంలో రక్తం**



**మూత్రం దుర్వాసన:** సాధారణంగా ఆరోగ్యంగా ఉండే వ్యక్తుల్లో మూత్రం వాసన రాదని.. కానీ, కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్రం నురుగుతో పాటు దుర్వాసన వస్తుందని అంటున్నారు. ఇంకా యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడూ కూడా మూత్రం ఇలానే వస్తుందని చెబుతున్నారు. బ్యాక్టీరియా కారణంగా యూరిన్ దుర్వాసన వస్తుందని వివరిస్తున్నారు.

**కొద్దిగా మూత్ర విసర్జన చేయడం:** ముఖ్యంగా మూత్రం పోసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని నిపుణులు అంటున్నారు. మూత్రపిండాల్లో కొన్నిసార్లు పెద్ద రాళ్లు మూత్ర నాళంలో చిక్కుకుపోతాయని.. దీని వల్ల మూత్ర విసర్జన సాఫీగా జరగదని చెబుతున్నారు. ఇంకా మూత్ర ప్రవాహాన్ని రాళ్లు అడ్డుకుంటాయని.. ఫలితంగా వాష్‌రూమ్‌కు వెళ్లిన ప్రతి సారీ కొద్ది మొత్తంలో మూత్రం వస్తుందని వివరిస్తున్నారు.

**మూత్ర పిండాలు**





**వికారం, వాంతులు:** మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి వికారం, వాంతుల లక్షణాలు సాధారణంగా కనిపిస్తుంటాయని నిపుణులు అంటున్నారు. దీని వల్ల నొప్పి కూడా ఎక్కువగా బాధ పెడుతుంటుందని వివరిస్తున్నారు.

చలి జ్వరం: ఇంకా మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో చలి జ్వరం లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. ఎందుకంటే కిడ్నీలో ఉండే రాళ్లు మూత్ర నాళాన్ని అడ్డుగా ఏర్పడి మూత్రం బయటకి విసర్జితం కాకుండా చేస్తుందని తెలిపారు. ఇలా రాళ్లు అడ్డుపడటం వల్ల మూత్రం తిరిగి కిడ్నీలోకి చేరి ఇన్‌ఫెక్షన్‌కి దారి తీసి.. ఇన్ఫెక్షన్ వల్ల చలి జ్వరం వస్తుందని వివరిస్తున్నారు.



# బీపీ, షుగర్ ఉన్నవాళ్లు మందు తాగొచ్చా?





* ఇలా చేస్తే డేంజర్!
* రోజురోజుకూ పెరుగుతున్న డయాబెటిస్ బాధితుల సంఖ్య
* మద్యం విషయంలో నిపుణుల కీలక సూచనలు

ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా మెజార్టీ జనాలు డయాబెటిస్ బాధితులే. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయితే నిత్యం మందులు వాడాల్సిందే. అంతేకాకుండా తినే ఆహారం విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఈ క్రమంలోనే మధుమేహులు మద్యం తాగొచ్చా? తాగితే ఏం జరుగుతుంది? అనే సందేహాలు వస్తుంటాయి. మరి దీనికి నిపుణుల సమాధానం ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.ఈ రోజుల్లో చాలా మందికి మద్యం తాగే అలవాటు ఉంది. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయమేమిటంటే మందు తాగడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువని, ఇక మధుమేహం ఉన్నవారు ఆల్కహాల్ తాగితే మరికొన్ని అనారోగ్య సమస్యలు వచ్చే ఛాన్స్ ఉంటుందంటున్నారు. అసలు డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు మద్యం తాగకపోవడమే మంచిదని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎస్ మనోహర్ అంటున్నారు. డయాబెటిస్‌కు మద్యం తోడైతే అగ్నికి ఆజ్యం పోసినట్లే అని వివరిస్తున్నారు. ఎందుకంటే మధుమేహులకు సహజంగానే నాడులు దెబ్బతినే ముప్పు ఎక్కువని, దీనికి తోడు డ్రింక్ చేయడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని అంటున్నారు. ఎంత ఎక్కువకాలం నుంచి డయాబెటిస్‌తో బాధపడుతుంటే అంత ఎక్కువగా నాడులు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.దీని కారణంగానే చాలా మంది కాళ్లు చేతుల తిమ్మిర్లు, మంట పెట్టటం, సూదులతో పొడిచినట్టు అనిపించటం వంటి సమస్యలతో ఇబ్బందులుపడతారని అంటున్నారు. ఇక దీనికి మద్యం కూడా తోడైతే సమస్య మరింత తీవ్రమవుతుందని, ఇంకాస్త త్వరగా నాడులు దెబ్బతినే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఈ కారణంగా కాళ్లు మొద్దుబారి, పుండ్లు పడొచ్చని, ఒకవేళ పుండ్లు మానకపోతే వేళ్లు, పాదాలు, కాళ్లు తొలగించాల్సి రావొచ్చని అంటున్నారు. ఇవేకాకుండా ఇంకొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.సాధారణంగానే షుగర్ ఉన్నవారిలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండవు. అదే వారు ఆల్కహాల్ సేవించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలలో చాలా మార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా మద్యం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఇది హైపోగ్లైసీమియాకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా తక్కువగా ఉండే పరిస్థితిని హైపోగ్లైసీమియా అంటారు. చెమటలు పట్టడం, వణుకు, ఆకలి, బలహీనత, మూర్ఛ వంటివి దీని లక్షణాలు. ఇక దీనిని నియంత్రించకుండా వదిలేస్తే ఆకస్మిక మరణానికి దారితీయవచ్చంటున్నారు నిపుణులు.కాబట్టి డయాబెటిక్ రోగులు వీలైనంత వరకు మద్యానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఒకవేళ ఎప్పుడైనా మద్యం తాగాల్సి వస్తే విధిగా భోజనం చేసి, ఆ తర్వాత మాత్రలు వేసుకోవాలని సూచిస్తున్నారు. మద్యం తాగాక భోజనం చేయకపోతే మందులు వేసుకోవద్దని అంటున్నారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మనోహర్ చెబుతున్నారు.

# ఇవి పాటిస్తే సక్సెస్ మీదే

**ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు ప్రతి మహిళ జీవితం ఉరుకులు పరుగులే. పిల్లలు స్కూల్, భర్త ఆఫీస్ నుంచి ఇంటి పనులు వరకు. ఇంకా కొందరు వీటితోపాటు ఉద్యోగాలు చేస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల మధ్య వారి ఆరోగ్యం, లక్ష్యాలను పట్టించుకోరు.**

మరి ఇలా కాకుండా వారి కలలు నెరవేర్చుకోవాలన్నా, ఉన్నతి సాధించాలన్నా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా, దృఢంగా ఉండడం ఎంతో అవసరం ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే సంపూర్ణ ఆరోగ్యంతోనే మనం అన్నింటా శక్తిమంతులవుతారు. ఇందుకోసం చక్కటి పోషకాహారం తీసుకోవడంతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**సరైన పోషకాహారం తప్పనిసరి:** ఏ వయసులో ఉన్న మహిళలైనా సరే మంచి పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఇందులో భాగంగా తాజా పండ్లు, కూరగాయలు, మాంసం, చేపలు, బీన్స్, పెరుగు, మొలకెత్తిన గింజలు వంటి ప్రొటీన్లు ఎక్కువగా లభించే పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. వీటివల్ల శరీరంలో ఎక్కువ మొత్తంలో శక్తి ఉత్పత్తవుతుందని తెలిపారు. దీని వల్ల బరువు అదుపులో ఉండి చురుగ్గా ఉండడంతో పాటు ఏ పనైనా శ్రద్ధగా చేసుకోగలుగుతారని వివరిస్తున్నారు

**పోషకాహారం**

ముఖ్యంగా మహిళలు నెలసరి సమయంలో కూడా ఎక్కువ శక్తి కోల్పోయే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇలాంటి సమయంలో ఐరన్ ఎక్కువగా లభించే మొలకెత్తిన గింజలు, బాదం, రెడ్ మీట్ వంటివి తీసుకోవడం వల్ల కోల్పోయిన శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంటుందని వెల్లడిస్తున్నారు.

ఇక గర్భధారణ సమయంలో, ప్రసవం తర్వాత మొదలైన సందర్భాల్లో కూడా ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. అయితే, ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా శక్తిమంతంగా ఉండడానికి డాక్టర్ సలహాతో మంచి పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అంటున్నారు.

**గర్భిణీ**

మహిళలు పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో.. దాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం కూడా అంతే ముఖ్యమని అంటున్నారు. బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ వంటివి రోజూ ఇష్టం వచ్చినట్లుగా ఎప్పుడు పడితే అప్పుడు చేయకుండా.. వాటికంటూ ఒక కచ్చితమైన సమయం నిర్దేశించుకోవాలని సూచిస్తున్నారు. అలాగే ఒకేసారి ఎక్కువ తినకుండా కొద్ది మొత్తంలో ఎక్కువసార్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతున్నారు. ముఖ్యంగా బయట దొరికే స్నాక్స్, జంక్‌ఫుడ్‌కు సాధ్యమైనంత దూరంగా ఉండడం మంచిదని సలహా ఇస్తున్నారు. వీటన్నిటినీ క్రమం తప్పకుండా పాటిస్తే ఆరోగ్యానికి ఆరోగ్యం.. శరీరానికి శక్తీ లభిస్తాయని వివరిస్తున్నారు.

**వ్యాయామం మానద్దు**

శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు కావడానికి వ్యాయామం ఎంతగానో సహకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వ్యాయామం చేసే క్రమంలో శరీరంలోని కణజాలాలకు ఆక్సిజన్, పోషకాలు బాగా సరఫరా అవుతాయని వెల్లడిస్తున్నారు. ఫలితంగా గుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుందని అంటున్నారు. అలాగే కండరాలు దృఢంగా తయారవడంతో పాటు శరీరానికి శక్తి అందుతుందని వివరిస్తున్నారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని అదనపు క్యాలరీలు కరిగి బరువును కూడా అదుపులో ఉంచుకోవచ్చని సూచిస్తున్నారు.

**ధ్యానం**

వ్యాయామం చేయడం గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని నిపుణులు అంటున్నారు. వ్యాయామం చేసే క్రమంలో శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుందని.. తద్వారా గుండె సంబంధిత సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడచ్చని వివరిస్తున్నారు. ముఖ్యంగా ఒత్తిడిలో ఉన్నప్పుడు ఓ అరగంట వ్యాయామం చేయడం వల్ల మెదడులో విడుదలయ్యే కొన్ని రకాల రసాయనాల వల్ల మనసు రిలాక్సవుతుందని చెబుతున్నారు. దీంతో పాటు శరీరంలో కొత్త శక్తి ఉత్పత్తి అవుతుందని వెల్లడిస్తున్నారు. కాబట్టి రోజూ ఎదురయ్యే ఒత్తిడి నుంచి విముక్తి పొందాలంటే కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడాన్ని రోజువారీ పనుల్లో భాగం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. అలాగే వ్యాయామం చేయడం వల్ల శరీరం అలసిపోయినట్లై నిద్ర కూడా సుఖంగా, ప్రశాంతంగా పడుతుందని అంటున్నారు.

**వైద్య పరీక్షలు మరవద్దు!**

ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. అయితే చాలామంది ఆడవాళ్లు ఒంట్లో బాగానే ఉంది కదాని.. ఇప్పుడు వైద్య పరీక్షలెందుకు అని అనుకుంటారు. కానీ ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోయినా వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా తప్పనిసరిగా చేయించుకోవాలని సలహా ఇస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో వచ్చే రకరకాల ఆరోగ్య సమస్యల గురించి అవగాహన పెంచుకుని అవి రాకుండా ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని చెబుతున్నారు.

ముఖ్యంగా బీపీ, మధుమేహం వంటివి యవ్వనంలో ఉన్నప్పుడు రాకపోయినా వయసు పెరిగే కొద్దీ వస్తుంటాయి. కాబట్టి ముందు నుంచీ వీటిపై అవగాహన పెంచుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో ఆరోగ్యం గురించి చింతించాల్సిన అవసరం ఉండకపోవచ్చని అంటున్నారు.

వీటితో పాటు సంవత్సరానికోసారి దంత పరీక్షలు, దంతాలను శుభ్రం చేయించుకోవడం, రెండేళ్లకోసారి కంటి పరీక్షలు, రోగనిరోధక శక్తి ఎలా ఉందో తెలుసుకోవడానికి ఉపకరించే పరీక్షలు, రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తపడడానికి మమోగ్రామ్; పెల్విక్ ఎగ్జామ్, పాప్‌స్మియర్; ఎముకలకు సంబంధించిన పరీక్షలు మాత్రం నిర్ణీత సమయం ప్రకారం తప్పనిసరిగా చేయించుకోవాలని సూచిస్తున్నారు.

**ఆందోళన వద్దు:** జీవితంలో ఒత్తిళ్లు, సమస్యలు సాధారణంగా వస్తుంటాయి. వాటినే ఆలోచిస్తూ ఆందోళన చెందడం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే అనవసరమైన వాటికి ఆందోళన చెందడం, మానసిక ఒత్తిడి, ఆదుర్ద పడవద్దని సూచిస్తున్నారు. వీటి వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి క్రమంగా క్షీణించి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కాబట్టి ఎప్పుడూ నవ్వుతూ, ఆనందంగా ఉండడం వల్ల ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా జాగ్రత్తపడచ్చని సలహా ఇస్తున్నారు.

ఆనందంగా ఉండండి

**ఆధ్యాత్మిక చింతనతో:** ఆధ్యాత్మిక చింతన ద్వారా కూడా ప్రశాంతను పొంది తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు అంటున్నారు. దీని వల్ల మానసికంగానూ దృఢంగా ఉండచ్చని చెబుతున్నారు. ఇందుకోసం రోజూ రాత్రి పడుకోవడానికి ముందు ప్రశాంతమైన ప్రదేశంలో ఒంటరిగా కూర్చుని కాసేపు ధ్యానం చేయాలని సూచిస్తున్నారు. వీటితో పాటు ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఉండడం, ఆత్మవిశ్వాసం పెంచుకోవడం వల్ల అటు శారీరకంగా, ఇటు మానసికంగా ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండచ్చని సలహా ఇస్తున్నారు. ఈ సలహాలు పాటించడం వల్ల మహిళలు అనకున్న కలలు నెరవేర్చుకోవచ్చు!

